ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74983
Office — 72244

Regd. A 509

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంచరకు కాలం	అంచుకు	రు 4.00
కంట్రాక్టు 100 అంచు 12 నెలలకు	"	3.00
కంపెనీ, బాండ్లు, కోర్టు నోటీసులు	"	6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
ఆంధ్రభూమి,
సికింద్రాబాద్ (ఆం.ప్ర.)
వివరాలకు

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

110961

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	ఏమోసం ద్వారా
సంవత్సరానికి	రు 27 00	28 00	36 00
అర్ధసంవత్సరానికి	రు 14 00	15 00	19 00
మూడు నెలలకు	రు. 7 00	8.00	10 00
ఒక నెలకు	రు. 2 35	—	—

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (ఆం.ప్ర.)
వివరాలకు

సంపుటి 4 : సంచిక 347 * సికిందరాబాద్ 22-9-1964 మంగళవారం * 4 పేజీలు 7 పైసలు

పాఠశాలలో కలుషితాహారంతిన్న 40 మంది బాలల మర్మరణం

నాగా అజ్ఞాతనాయకుల కోర్కెలపైసానుభూతితో పరిశీలన

ప్రధాని శాస్త్రి ప్రకటన

కలకత్తా, సెప్టెంబర్ 21 (పి. టి. ఐ)

నాగా నాయకుల సహేతుకమైన అభ్యర్థనలపట్ల ప్రభుత్వం ఉదారవైఖరి ప్రదర్శిస్తుందని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నిన్న ఇక్కడ అన్నారు.

నాగానాయకులతో చర్చలు జరపడంవల్ల వారి కోర్కెలేమిటో తెలుస్తాయని ఆయన అన్నారు.

నాగా రాష్ట్రానికి ఈవరకే స్వపరిపాలనా ప్రతిపత్తి ఉన్నదనీ, సహేతుకమైన అభ్యర్థనలను చేయాలని ఒప్పించాలనే ఆశయంతోటే నాగానాయకులతో నేడు ప్రభుత్వం చర్చలు ప్రారంభిస్తున్నదనీ ఆయన వివరించారు.

స్వతంత్రాధికారాలుగల రాష్ట్రంగా నాగాలాండ్‌ను రూపొందించే యోచన లేదనీ, భారతదేశంలో భాగంగా తమ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహాయాన్ని వారు కోరవచ్చనీ, అదిగాక సహాయం అందజేయడం సహజమనీ ప్రధాని అన్నారు.

లోక్‌సభలో కంపెనీల చట్టం సవరణ బిలు ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

1956 లో చేసిన కంపెనీల చట్టంలో పలు సవరణలను చేయడానికి ఉద్దేశించిన బిల్లును శ్రీ బలరామ్‌భగత్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

దాల్మియా-జైన్ కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తు జరిపిన వినయక్ లోన్ కమిషన్ సిఫార్సులను దఫారీ - శాస్త్రి కమిటీ సిఫార్సులను అమలు పరిచడానికి కూడా ఈబిల్లు ద్వారా అవకాశం అవుతుంది.

మరో 200 మందికి ఆస్పత్రిలో చికిత్స

కర్నూలు జిల్లాలోని మద్దికెర గ్రామంలో ఘోర సంఘటన

(ఆంధ్రభూమి విలేకరి)

పత్తికొండ, సెప్టెంబర్ 21

విషం కలిసిన ఆహారం తిన్న ఫలితంగా ఇక్కడకు 18 మైళ్ళ దూరానగల మద్దికెర గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 40మంది గత శుక్రవారానాడు మరణించినటు తెలుస్తున్నది మరి 200 మంది బడిపిల్లలను లోకల్ ఫండ్ ఆసుపత్రిలో చేర్చారు.

ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకం క్రింద ఈ ఆహారాన్ని పాఠశాలలోటే సమకూర్చారు. దీనికి తగ్గట్టు ఆసుపత్రిలో సరిగా మందులు లేనట్లు కూడా తెలుస్తున్నది. ఈ పిల్లలకు చికిత్సచేసే నిమిత్తం మందులూ రసాన్ని మద్దికెర పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. కామకృష్ణారెడ్డి సమకూర్చారు.

ఈ సమాచారం అందగానే జిల్లా వైద్యాధికారి శ్రీ సి రామనందారెడ్డి గత పాయంత్రం ఈ గ్రామానికి వెళ్ళి పరిస్థితిని తెలుసుకున్నారు ఈ ఆహారాన్ని పరీక్షార్థం పంపారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ విజయ శాస్త్రి రెడ్డి, ఎడ్మండ్ దిన్న పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి కూడా పాయంత్రం ఆ గ్రామానికి వెళ్ళి విచారించారు.

కేర్ సంస్థ ప్రకటన

హైదరాబాద్: కేర్ సంస్థ సరఫరా చేసిన ఆహారాన్ని తిన్న కారణంగా 18 మంది నుండి 25 మంది వరకూ బడిపిల్లలు మరణించడమనేది అసంభవమని కేర్ సంస్థ కార్యాలయం వారు ప్రకటించారు. కేర్ సంస్థ సరఫరా చేసిన ఆహార పదార్థాలను తిన్న ఏ భారతీయ విద్యార్థి ఇంతవరకూ మరణించలేదనీ కేర్ సంస్థ 35 లక్షల ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నప్పటికీ ఎక్కడా ఇటువంటి సంఘటన జరగ లేదనీ వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాలోని బడి పిల్లలకు సరఫరా చేసినట్లుగానే ఇక్కడ కూడా సరఫరా చేయడం జరిగింది.

భారత దేశంలో ఇటువంటి అరోపణలు చేసినప్పుడల్లా అవి నిజం కాదని రుజువయాయి ఈవిషాదసంఘటన సంభవించడానికి గల అసలు కారణమేమైనదో త్వరలోనే తెలుసుకోగలమని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

"భారత్ బంద్ దినం" సందర్భంగా నగరంలో బహిరంగ సభలు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ఏ యస్.యస్.)

సెప్టెంబర్ 26న జరుగనున్న "భారత బంద్ దినం" సందర్భంగా జంటనగరాలలో ఏర్పాటుచేసిన బహిరంగసభలలో మొదటి సభ నిన్న పాయంత్రం సికింద్రాబాద్‌లో జరిగింది. సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇద్రీవిశాల్ పిట్టి, మజిస్ నాయకుడు శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఉవైసీ ప్రభృతులు ప్రసంగించారు.

డబీర్ పురాలో జరిగిన సభలో సిటీ కమ్యూనిస్టు మితవాదవర్గ నాయకుడు శ్రీ కె. యల్. మహేంద్ర, అతివాదవర్గ నాయకుడు శ్రీ అబ్దుల్ ఖుద్దూస్ సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మజహరుద్దీన్ ప్రసంగిస్తూ "భారత్ బంద్ దినంనాడు" సంపూర్ణ హర్తాల్ జరుపాలని ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబరు 22న కోఠీ మసీదువద్ద 23న గుల్జార్ హౌజ్‌వద్ద, 24న జూబిలీ హాల్ బజారులో బహిరంగ సభలు జరుగుతాయి.

ఆ సభలలో శ్రీయుతులు మఖ్దూం మొహియుద్దీన్, డాక్టర్ రాజ్ బహదూర్ గౌర్, ఇద్రీవిశాల్ పిట్టి, అబ్దుల్ ఖుద్దూస్, సుల్తాన్ సలాహుద్దీన్ ఉవైసీ ప్రభృతులు ప్రసంగిస్తారు.

రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆహార విధానాలపట్ల నిరసన తెలియజేయడానికి సెప్టెంబరు 26న "భారత్ బంద్ దినం" జరుపుతున్నారు.

పథకాలరచన, అమలు మధ్య కాలహరణం పరిశ్రమలకు నష్టకరం

ప్రధాని శాస్త్రి వివరణ

కలకత్తా, సెప్టెంబర్ 20 (పి.టి.ఐ)

భారీ పరిశ్రమల రంగంలో పథకాల రచనకు, అమలుకు మధ్య వ్యవధాలు యాపిన జరగకుండా చూడటం ఎంతైనా అవసరమని పథకాలకు కార్యాన్వయం చేయడం శీఘ్రగతిని జరగాలని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి వేడిక్కడ సూచించారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభా కాంగ్రెస్ పార్టీ రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ పరిశ్రమ ప్రారంభం కావడంలో ఆలస్యంకావడం వల్ల మూలధనం పట్టుపడి ధరల పెరుగుదలకు దారితీయగలదని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

ఈ వాడు దేశ మెదుర్కొంటున్న ఆహార పరిస్థితిని గురించి కూడా శ్రీ శాస్త్రి ప్రస్తావించారని పి.సి సి ప్రతినిధి తెలిపారు.

వర్షం వంట పరిస్థితి బాగుందని, విదేశాల నుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవడం కూడా జరుగుతున్నదని సమస్యాత్మకతను అధిగమించడం సులభసాధ్యం కాగలదని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టడం ద్వారా క్రమంగా ధరలను స్థిరీకరించవచ్చునని ఆయన అన్నారు.

దుర్గాపూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ మహాసభలు చాలా నిరాడంబరంగా ఉండగలవని కూడా ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతున్న సందర్భంలో చెప్పారు.

కొన్ని రాజకీయ పార్టీలు తమను గూర్చి తప్పుడు ప్రచారాలు చేస్తూ చీలికలు సృష్టించడానికి యత్నిస్తున్నాయని తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో కానెప్పుడూ ముఖ తత్వానికి దూరంగా ఉంటూ వచ్చానని ఆయన అన్నారు.

నెహ్రూ మూల విధానాల పనుసరిస్తూ దేశ ఆర్థిక పురోగతికి కృషిచేసే విషయంలో ఆయన తన దృఢ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

బ్రిటిష్ యుద్ధనౌకతో ఢీకొని జపాన్ టాంకర్ మునక

టోక్యో, సెప్టెంబర్ 20 (రాయిటర్)

జపాన్ దక్షిణ తీరంలో బ్రిటిష్ యుద్ధనౌకతో ఢీకొన్న జపాన్ మూడు రవాణా నౌకలేడు మునిగిపోయిందని నౌకా రక్షణమండలి ప్రకటించింది.

ఈ మూడు రవాణా నౌకను నౌకా రక్షణ మండలి గుర్తించలేక పోయింది ఐతే నౌకా సిబ్బందిలో ఎవరుగురి జాడ తెలియడంలేదని వార్తలు అందినట్టు ప్రకటించింది.. బ్రిటిష్ నౌకకు ఎట్టి నష్టం సంభవించినదీ వివరాలు తెలియలేదు.

లాభాలార్జిస్తున్న ప్రభుత్వ సంస్థలకు కూడా బోనస్‌సూత్రం వర్తింపు

జనసంఘ నాయకుని అభ్యర్థన

జయపూర్, సెప్టెంబర్ 21 (పి టి ఐ)

లాభాలు సంపాదిస్తున్న ప్రభుత్వ రంగ వ్యవస్థలకు-రైల్వే, తంతిపాలా మొదలైన వాటికి కూడా బోనస్ చెల్లింపు సూత్రం వర్తించాలని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి నేడిక్కడ అభ్యర్థించారు.

అఖిలభారత స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల సంఘం 12వ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై అభ్యర్థన చేశారు.

లోకల్ కమిషన్ వెజారిటీ రిపోర్టును అంగీకరించగలమని ఇదివరకే వాగ్దానం చేసింది కాబట్టి కమిషన్ రిపోర్టును యథాతథంగా అమోదించాలని కూడా ఆయన కోరారు.

ఈ సంవత్సరానికి శ్రీ వాజపేయి తిరిగి అధ్యక్షులుగా ఎన్నికైనారు. పార్లమెంట్ సభ్యుడు శ్రీ పి. కె. కుమారన్, శ్రీ కె. పి. రామస్వామి ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె. పి. రాఘవన్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ నుండి కొందరిని బహిష్కరించే సూచన

న్యూయార్క్, సెప్టెంబర్ 21 (యు.యస్ ఐ)

పూర్వం టాట్కిస్ అనుచరులను రష్యన్ కమ్యూనిస్ట్ పార్టీనుండి మూకుమ్మడిగా స్టాలిన్ బహిష్కరించినట్టుగానే మళ్లీ నేడు చైనా కమ్యూనిస్టు పార్టీలో మూకుమ్మడిగా నాయకులను బహిష్కరించే సూచనలు కనిపిస్తున్నాయి.

మావో ప్రధాన కార్యదర్శి పదవి కృశ్చేవ్ పట్ల సానుభూతి చూపుతున్నారని ఆరుగురు కమ్యూనిస్టులని అనుమానం ఉన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులందరినీ పదవీ భ్రష్టుల్ని చేసే అవకాశం ఉన్నది.

బిక్కనూరు ప్రాంతంలో కలరాసోకి 8మంది మృతి

బిక్కనూర్, సెప్టెంబర్ 21

ఇక్కడికి ఎనిమిదిమైళ్ళ దూరానగల చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఇటీవలకలరా సోకి ఐదుగురు మరణించారు రాజంపేటలో మరి ముగ్గురు మరణించారు

నగర కార్మికుల సమ్మె విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20

నగరంలో విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్స్, పి. డబ్ల్యు డి. వర్క్‌షాపులలో పనిచేసే 3500 మంది కార్మికులు ఆరురోజులుగా జరుపుతున్న సమ్మెను నేటి సాయంత్రం విరమించారు.

శ్రీ వి యస్. మహాదేవ్ సింగు తదితర రేడ్ యూనియన్ నాయకులు సమ్మె నిర్బంధంమంది నేటి రాత్రి విడుదల చేశారు.

హెచ్చు చేసిన కరువుభత్యాన్ని వెనుకటి నుండే అమలులోకి వచ్చినట్టుగా పరిగణించడం మొదలుగాగల కోర్కెలపై కార్మికులు సమ్మె ప్రారంభించారు.

అడపాదడపా అల్లరులు పడుతూనే ఉన్నా లెక్కచేయక కార్మికులుగత ఆరు రోజులు ప్రదర్శనలు సమావేశాలు జరుపుతున్న పబ్లిక్ లైబ్రరీయట్ సమీప మైదానానికి విడుదలైన వెంటనే శ్రీ మహాదేవ్ సింగు మొదలైన నాయకులందరిని తీసుకువచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ యస్.వి. గిరి శాస్త్రి ముఖ్యమంత్రితో జరిపిన చర్చలఫలితంగా సమ్మె నాయకులపై అభియోగాలను ఉపసంహరించుకొని వారిని విడుదలచేయాలని శాస్త్రి ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

సమ్మెలో నేరవలసిందిగా కార్మికులను ప్రేరేపించడం మొదలుగాగల ఆరోపణలతో రక్షణ నిబంధనలక్రింద శ్రీ మహాదేవ్ సింగు ప్రభృతులను ఈ నెల 15 వ తేదీ నుండి ప్రభుత్వం నిర్బంధంలో ఉంచింది. ఆరోజు నేకు వరూ మన కార్మికనాయకులను పోలీసులు అరెస్టు చేసారు.

సమ్మె విరమణానంతరం కార్మికుల కోర్కెలపై ప్రభుత్వంతో చర్చలు జరగగలవని శ్రీ యస్. వి. గిరి తెలిపారు.

శ్రీ మహాదేవ్ సింగును విడుదలచేస్తే వేమరుతుగా సమ్మెఉపసంహరణకుఆయన ఆదేశించగలరని, చర్చలకు అనుకూల పరిస్థితి ఏర్పడగలదని శాస్త్రి ముఖ్యమంత్రికి శ్రీ గిరి లేఖ ద్వారా తెలియజేశారు.

సమ్మె సందర్భంగా అరెస్టుచేసిన శ్రీయుతులు వి. యస్. మహాదేవ్ సింగు గోవిందాచారి, మహబూబ్ ఖాన్, మహమ్మద్ నూర్, మహమ్మద్ అహంగీర్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, యల్. బాలకిషన్, మహమ్మద్ ఉస్మాన్‌లను నేడు విడుదల చేసారు.

హోమ్‌గార్డులు సైనిక సిబ్బంది, తదితరుల సహాయంతో సమ్మెశాలలో విద్యుచ్ఛక్తి మంచినీటి సరఫరాలను ప్రభుత్వం నిరాటంకంగా నిర్వహించింది.

సమ్మెలో పాల్గొన్న 3500 మంది సమ్మె కారులలో 2100 మంది విద్యుచ్ఛక్తి శాఖకు, 600 మంది పబ్లిక్ వర్క్స్ శాఖకు, 800 మంది వాటర్ వర్క్స్ శాఖకు చెందిన వారు.

సమ్మెదారులకు మహాదేవ్‌సింగ్ అభినందనలు

విడుదలైన అనంతరం కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ సమ్మె ఫలప్రదమైనదని శ్రీ మహాదేవ్ సింగు అన్నారు. మనదేశ ట్రేడ్ యూనియన్ చరిత్రలో ప్రథమ పర్యాయంగా సమ్మె విరమణకు ముందు కార్మిక నాయకులు విడుదల ఈ సందర్భంలోటే జరిగిందని ఆయన అన్నారు.

సమ్మె విరమణ జరిగింది. గనుక కార్మికుల కోర్కెలను పరిశీలించవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉన్నదనీ, కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించడం నైతికంగా ప్రభుత్వ ధర్మమనీ ఆయన అన్నారు. ఈ కోర్కెలపట్ల ప్రభుత్వం అవలంబించే వైఖరిపైన కార్మికుల భవిష్యత్కార్యక్రమం ఆధారపడి ఉంటుందని ఆయన వివరించారు.

సమ్మెను విజయవంతంగా కొనసాగించినందుకు కార్మికులను అభినందిస్తూ నాయకులు చెంతలేక పోయినా కార్మికులు సమ్మె కొనసాగించ గలరనే గుణ

(మిగతా 4వ పేజీలో)

సుగమంచిపల్లి వద్ద లారీ దోపిడి

(ఆంధ్రభూమి విలేకరి)

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 21

ఈనెల 15వ తేదీనాటి అర్ధరాత్రి వేళ ఇమ్మలమడుగునుండి ప్రొద్దుటూరు వరకు ప్రయాణం చేస్తున్న ఒక మోటారు లారీని సుగమంచిపల్లి వద్ద దారాపు 30 మంది కర్రలతో వచ్చి అటకాయించి 8 బస్తాలు ఉపవలు, లారీలోని వారివద్ద నుండి దారాపు రు 900 లు రొక్కం దోచుకొని పోయారని ఇక్కడికి చేరిన సమాచారంవల్ల తెలుస్తూంది.

ఇమ్మలమడుగు పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ ఎ. సుదర్శన్, ఇన్ స్పెక్టర్ శ్రీ ఎం ఎ. పరీఫ్, సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీ శివరెడ్డి, ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లారు. పోలీసులు తత్వాప్తు జరుపుతున్నారు

మూడు స్క్వాడ్రన్లకు 'మిగ్' విమానాలు

రష్యాతో కుదుర్చుకొన్న ఒప్పందాలవల్ల సాధ్యం కానున్నట్టు శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పి టి ఐ)

మన దేశంలో "మిగ్" ఫ్యాక్టరీని త్వరితగతిని నిర్మించే నిమిత్తం సోవియట్ యూనియన్ యంత్రాలను సరఫరా చేయడానికైఉభయదేశాల మధ్య ఒప్పందం కుదిరినట్టు రక్షణమంత్రి శ్రీ వై. బి చవన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రెండు వేల పదాలతో కూడిన ఒక నివేదికను పత్రికా సమర్పించిన సందర్భంలో శ్రీ చవన్ పై విషయం చెప్పారు.

సోవియట్ యూనియన్‌తో కుదుర్చుకొన్న ఒప్పందాల ప్రకారం మిగ్-21 విమానాల విడిభాగాలను అమర్చడానికి కొన్ని మిగ్-21 విమానాలను కొనడానికి గూడా ఏర్పాట్లు జరుగుతాయి

అమెరికా సహాయం

రక్షణ సంబంధమైన సామగ్రులను కొనడానికి గాను వెంటనే ఒక లక్ష డాలర్ల వరకు అమెరికా సహాయం చేస్తున్నట్టు కూడా శ్రీ చవన్ చెప్పడం జరిగింది.

అమెరికా కొత్తఆర్థిక సంవత్సరంలో మరో కోటి డాలర్ల మేరకు రక్షణ సహాయం [illegible] గ్రాంటులరూపంలో కొంతసహాయం చేయడానికి వాగ్దానం చేసింది. ఇలాగ్రాంటుల రూపంలో ఇచ్చే సహాయం విలువ అంతగా కట్టడం ఇప్పుడు సాధ్యం కాలేదు. ఇండియా రక్షణ కృషికి భవిష్యత్తులో అమెరికా సహాయం గురించి అప్పుడప్పుడు ఉభయ దేశాలమధ్య చర్చలు జరుగుతుండాలని అంగీకారం కుదిరినట్టు శ్రీ చవన్ చెప్పారు.

శ్రీ చవన్ తన ప్రకటనను చదవడానికి లేచి నుంచోగానే అది చదవడానికి ఎంత సేపు పట్టుతుందని స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగు అడిగారు.

సుమారు పదిహేను నిమిషాలు పట్టవచ్చునని శ్రీ చవన్ సమాధానం చెప్పారు.

పదిహేను నిమిషాలు పట్టే పక్షంలో ప్రకటనప్రతులను సభ్యులకు ఇస్తే, వారు దానిని చదివి రేపు ప్రశ్నలు అడగవచ్చునని స్పీకర్ సూచించారు.

ప్రకటన చాలా ముఖ్యమైనది గనుక రక్షణమంత్రిని చదవనివ్వాలని శ్రీ భగవంత్ రూ అజాద్ మరి కొందరు సభ్యులు సూచించారు. శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ హేమ కారువా గార్లు స్పీకర్ సూచనను సమర్థించారు.

కొద్ది సేపు చర్చ జరిగిన అనంతరం ప్రకటనను సభకు సమర్పించి, ప్రతులను సభ్యులకు అందజేసారు.

మిగ్ ఫ్యాక్టరీలు మూడింటికి అవసరమైన యంత్ర సామగ్రులను సరఫరా చేయడమే గాక రష్యా తెలికరకం టాంకులను, తత్సంబంధమైన సామగ్రులను కూడా సరఫరా చేస్తుంది. మిగ్ ఫ్యాక్టరీలనిర్మాణంతోపాటు సమాంతరదళంలో [illegible] స్క్వాడ్రన్లకు సరిపడే విమానాలను సమకూర్చుకోవడం జరుగుతుంది.

ఐదు పంచవర్షాల కాలంలో అమలు జరగనున్న ఇండియా రక్షణ ప్రణాళికకు రష్యా, అమెరికా, బ్రిటన్ దేశాలు ఇస్తున్న సహాయాన్ని శ్రీ చవన్ వివరించారు.

శ్రీ చవన్ చేసిన ప్రకటనలోని అంశాలపై వివరణలు కావలసివస్తే సభ్యులు మరో రోజు ఎప్పుడైనా అడగవచ్చునని స్పీకర్ సూచించారు.

బ్రహ్మపుత్రనదికి వరదలు

గౌహతి, సెప్టెంబర్ 21 (యు.ఎస్.ఐ)

బ్రహ్మపుత్రానది నీటిమట్టం నదికి ఎగువభాగాన భారీవర్షాలు కురిసిన ఫలితంగా గత కొంతకాలంగా క్రమంగా పెరుగుతున్నది ఇక్కడి నది నీటిమట్టం ప్రమాదసూచిగా మించి 2 అడుగులు పెరిగింది. నీటిమట్టం 0.6 అడుగులు పెరిగినట్టు రికార్డు అయినది.

మాల్టా స్వతంత్ర రాజ్యంగా అవతరణ

వాలెట్టా, మాల్టా సెప్టెంబరు 21 (రాయిటర్)

మధ్యధరా సముద్రంలోని బ్రిటిష్ వలస ప్రాంతంగా ఉన్న మాల్టాకు నిన్న అర్ధరాత్రి స్వాతంత్ర్య ప్రదానం జరిగింది. మాల్టా ప్రజలు ఆనందోత్సాహాలతో, కోలాహలాలతో స్వాతంత్ర్యోత్సవాలు జరుపుకొన్నారు

బ్రిటిష్ రాణి ప్రతినిధిగా "డ్యూక్ ఆఫ్ ఎడింబరో" స్వాతంత్ర్య ప్రధానోత్సవానికి హాజరైనారు. బ్రిటన్ పరాధీనాన్ని అవసరంలేని స్వతంత్ర మాల్టా పతాకాన్ని ఆరోహించారు.

ప్రసంగించిన ఉన్న లేబర్ పార్టీ ఒక రోజు నిరసనగా లేవదీసిన మరుసటిరోజే అంగీకార మాల్టాకు బ్రిటన్ స్వాతంత్ర్య ప్రదానం చేసింది ఈ విధంగా గత 164 సంవత్సరాల వలస పరిపాలనమండి మాల్టాకు విమోచనం లభించింది.

మాల్టా కోటి దివి వైశాల్యం 122 చదరపు మైళ్లు జనాభా 3 30 000.

డబ్బుకోసం రైల్వే ప్రయాణీకుని హత్య

నిందితుని అరెస్టు

కలకత్తా, సెప్టెంబర్ 21 (యు ఎస్ ఐ)

పిల్దా రైల్వేస్టేషన్ పాట్ ఫారమ్‌పై ఒక ప్రయాణీకుని కత్తితో పొడిచివేసి ఆయనవద్దనున్న డబ్బును నిన్న మధ్యాహ్నం అపహరించుకుపోయారు.

కుక్కనోయంతో నిందితుని పోలీసులు పట్టుకున్నారు. హాలా ప్రదేశానికి పోలీస్ కుక్కను తీసుకువచ్చారు రక్తం కారిన గుర్తులవెంబడి సేవన్‌కు సమీపంలోని రైల్వే కాలనీకి ఆ కుక్క దారితీసి [illegible] కుక్కను తీసుకువచ్చారు [illegible] గ్రాంటులరూపంలో కొంతసహాయం చేయడానికి వాగ్దానం చేసింది. ఇలాగ్రాంటుల రూపంలో ఇచ్చే సహాయం విలువ అంతగా కట్టడం ఇప్పుడు సాధ్యం కాలేదు. ఇండియా రక్షణ కృషికి భవిష్యత్తులో అమెరికా సహాయం గురించి అప్పుడప్పుడు ఉభయ దేశాలమధ్య చర్చలు జరుగుతుండాలని అంగీకారం కుదిరినట్టు శ్రీ చవన్ చెప్పారు.

శ్రీ చవన్ తన ప్రకటనను చదవడానికి లేచి నుంచోగానే అది చదవడానికి ఎంత సేపు పట్టుతుందని స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగు అడిగారు.

సుమారు పదిహేను నిమిషాలు పట్టవచ్చునని శ్రీ చవన్ సమాధానం చెప్పారు.

పదిహేను నిమిషాలు పట్టే పక్షంలో ప్రకటనప్రతులను సభ్యులకు ఇస్తే, వారు దానిని చదివి రేపు ప్రశ్నలు అడగవచ్చునని స్పీకర్ సూచించారు.

ప్రకటన చాలా ముఖ్యమైనది గనుక రక్షణమంత్రిని చదవనివ్వాలని శ్రీ భగవంత్ రూ అజాద్ మరి కొందరు సభ్యులు సూచించారు. శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ హేమ కారువా గార్లు స్పీకర్ సూచనను సమర్థించారు.

కొద్ది సేపు చర్చ జరిగిన అనంతరం ప్రకటనను సభకు సమర్పించి, ప్రతులను సభ్యులకు అందజేసారు.

మిగ్ ఫ్యాక్టరీలు మూడింటికి అవసరమైన యంత్ర సామగ్రులను సరఫరా చేయడమే గాక రష్యా తెలికరకం టాంకులను, తత్సంబంధమైన సామగ్రులను కూడా సరఫరా చేస్తుంది. మిగ్ ఫ్యాక్టరీలనిర్మాణంతోపాటు సమాంతరదళంలో [illegible] స్క్వాడ్రన్లకు సరిపడే విమానాలను సమకూర్చుకోవడం జరుగుతుంది.

ఐదు పంచవర్షాల కాలంలో అమలు జరగనున్న ఇండియా రక్షణ ప్రణాళికకు రష్యా, అమెరికా, బ్రిటన్ దేశాలు ఇస్తున్న సహాయాన్ని శ్రీ చవన్ వివరించారు.

శ్రీ చవన్ చేసిన ప్రకటనలోని అంశాలపై వివరణలు కావలసివస్తే సభ్యులు మరో రోజు ఎప్పుడైనా అడగవచ్చునని స్పీకర్ సూచించారు.

ఫ్రెంచికాంగో అధ్యక్షుడు త్వరలో చైనాసందర్శన

టోక్యో, సెప్టెంబర్ 21 (ఎ.పి)

పూర్వపు ఫ్రెంచి కాంగో అధ్యక్షుడు అల్బాన్ సెమ్బా మాంబాడిబాటి త్వరలో ఉత్తరార్థంలో పెకింగు సందర్శించనున్నట్టు సనవైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

అలీనరాజ్యాల సభలో చైనా దురాక్రమణ ప్రస్తావ వచ్చే సూచన

ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పి.టి.ఐ.)

అయిదవ ప్రపంచ అలీనరాజ్యాల సమావేశంలో భారత దేశంపైన చైనా జరిపిన దురాక్రమణ చర్య పరిశీలనకు వచ్చే అవకాశాన్నిగురించి ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఒక దేశం తన పరిహద్దును పొరుగు దేశంపైన బలప్రయోగం జరిపి మార్చుకోగలదాఅనే సాధారణ ప్రశ్న ఉదయించటం సంభవమని ఆయన డాక్టర్ రామమనోహర్ లోహియాకు చెప్పారు.

ప్రధాని శ్రీ శాస్త్రి సమాధానం చెప్పిన తరువాత పలువురు సభ్యులు విదేశాంగ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ స్వరణ్ సింగు ఉభయ సభలమధ్య ఉత్పన్నమయ్యే వివాదాల సమస్యను అలీన రాజ్యాల సమావేశంలో పరిశీలించక పోవచ్చునని ప్రకటన చేసినపుడు నిశితంగా విమర్శిస్తూ అసమ్మతి తెలియపరచారు.

రెండు దేశాల మధ్యన జరుగుతున్న సంఘర్షణను ఇటీవల పాకిస్తాన్ అధ్యక్షుడు అల్బాన్సేమహాంబాడిబాటి తెలిపిన ఉత్తరార్థంలో పెకింగు సందర్శించనున్నట్టు సనవైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

అలీన రాజ్యాల సమావేశంలో, రెండు దేశాల మధ్యన గల వివాదాల పరిశీలన జరుగక పోవచ్చునని ప్రారంభములో శ్రీ స్వరణ్ సింగు తెలిపారు.

మలేసియా, ఇండోనేషియా దేశాల మధ్యన ప్రజ్వలితమవుతున్న ఉద్రిక్త పరిస్థితిని సడలించడానికి భారతదేశం ఏదైనా చర్య తీసుకోగలదాయనే విషయంపై ఒక ప్రశ్నకు జవాబు ఇది వాంఛనీయమైన పదార్థం కానిఎప్పుడుయే దేశమైన అవలంబించవలసినదిఏర్పాటుచేయరాదు.

ఈ సమావేశంలో పాల్గొనే ఏ రెండు దేశాలమధ్యన గల వివాదాలుగాని లేక వివాదంగల ఏ ఒక్కదేశం సమావేశంలో పాల్గొనే సందర్భంలోగాని రెండు దేశాలకు సంబంధించిన వివాదాలు చర్చకు రావు.

పంచాంగం

మంగళవారం 22-9-64

స్వస్తి శ్రీ చాంద్రమానక్రోధినామ సంవత్సర భాద్రపద కృష్ణ పాడ్యమి రాత్రి గం. 9-41ని॥ ల వరకు. తదుపరి విదియ. ఉత్తరాభాద్ర సాయంత్రము గం 6-49 ని॥ ల వరకు తర్వాత రేవతి వర్జ్యము వెదువ జామున గం 5-42 ని॥ ల నుండి ఉదయము గం 7-29 ని॥ ల వరకు.

క్రీడా రంగమునకు సంబంధించిన విషయములకు ప్రయాణములకు వ్యాపారము నందలిమార్పులకు. కొత్త వ్యాపారములను ప్రారంభించుటకు- ఉదయము, మధ్యాహ్నము అనుకూలం.

ఉద్యోగ ప్రయత్నములకూ, ప్రభుత్వాధికారులతోనూ యితరులతోనూ సంప్రదించుటకూ సాయంకాలము శుభము.

సిరాస్తి వ్యవహారములు, వ్యాపారము నందు పెట్టబడులు ఈ రోజునకు నిలుపుదల చేయుట మంచిది.

వ్యాపార రంగం:- వెండి, బంగారములు తగ్గు ధరను సూచించును ప్రతి జనపదార్థములు, షేర్లుధర హెచ్చును సూచించును.

ఆంధ్రభూమి

మంగళవారం 22, సెప్టెంబర్ '64

అడ్డం తిరిగిన కథ

ఒరిస్సా ముఖ్యమంత్రి బిరెన్ మిత్రా పదవి విషయంలో నడుస్తున్న తతంగం కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వారి ద్వంద్వ మనస్తత్వానికీ, నిస్సహాయతకూ కాజా ఉదాహరణ. మిత్రా రాజీనామా ఉదంతం రాజకీయ ప్రహసనంగా తయారైంది. అసెంబ్లీ భవనం దగ్గర విద్యార్థుల అరాజక ప్రవర్తనమూ, అల్లరినీ నివారించలేక పోయినందుకు మిత్రాగారికి మనస్తాపం కలిగింది. అసెంబ్లీ పవిత్రతను కాపాడలేక పోయినందువల్ల తాను ముఖ్యమంత్రిగా ఉండడానికి అనర్హుడనని నిశ్చయించుకుని, అధిష్ఠాన వర్గానికి తన సంకల్పాన్ని తెలియ చేస్తూ రాజీనామా పత్రాన్ని పంపించారు.

ప్రజాస్వామ్య విలువలపట్ల మిత్రా కున్న ప్రగాఢ గౌరవాన్ని ఆ విధంగా మనం తెలుసుకుని సంతోషించడానికి అవకాశం లభించింది. ఆయన మీద రాజకీయ అవినీతి అభియోగాలు వేరే ఉన్నాయి. పదవిని దుర్వినియోగం చేసి అక్రమ ధనార్జన చేసినట్లు అభియోగాలున్నాయి. వాటివల్ల ఆయన చలించలేదు. పైగా తన యావదాస్తినీ రుణాలతో సహా ఒక రూపాయికి విక్రయిస్తానని ప్రకటించారు. కొందరు త్సాహులు ముందు కొచ్చారు: మిత్రా గారు మాట నిలబెట్టుకున్నారో లేదో, తరవాత ఏంజరిగిందో, సమాచారం తెలియలేదు. అధిష్ఠాన వర్గానికి ఎటూ తోచక గడుసుగా మౌనం వహించింది.

అదలా ఉంటూండగానే, విద్యార్థుల అల్లరి జరిగింది. సున్నిత మనస్కుడైన మిత్రాగారు ఖిన్నుడై పదవీ పరిత్యాగానికి సంసిద్ధులయారు. "సెభాష్!" అంది దేశం. అధిష్ఠాన వర్గం వెంటనే అంగీకరించింది. అంత త్వరగా నిర్ణయానికి రావడం అధిష్ఠానవర్గానికి ఏనాడూ అలవాటు లేదు: ఈ విషయంలో తడబడక, జాగు చెయ్యక. ఎడతెగని మీమాంసలో పడక తమీమని రాజీనామా అంగీకరించేసరికి కాళ్ళ చురుకూ, ధర్మాభినివేశంచూసి దేశం "సెభాష్" అంది.

కొత్త ముఖ్యమంత్రికోసం అన్వేషణ ప్రారంభమైంది. గవర్నరు బిశ్వనాథదాస్ గారితో రాయబారాలు నడిచాయి. ఆ 75 ఏళ్ళ వృద్ధుడు కూడా ముచ్చటపడి, "ప్రధాని నుంచి ఆహ్వానం వస్తే నాకు అభ్యంతరం లేదు." అని ఒకసారి కాదు రెండుసార్లు ఉత్సాహంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి పదవి యిస్తామంటే ఎవరైనా ఎగిరిగంతేస్తారు కాని అభ్యంతరం చెపుతారా? ఆ పదవిలోని ఆకర్షణ అలాంటిది!

పీటల మీది పెళ్లి ఆగిపోయిందన్నట్లుగా, హఠాత్తుగా కథ అడ్డం తిరిగింది. పెద్దలు నిర్ణయించిన సుముహూర్తాన ఒరిస్సా అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సమావేశమై మార్పు అనవసరమనీ, మిత్రాగారే ఆ పదవిలో కొనసాగాలనీ తీర్మానించింది! అందరి అంచనాలూ ఒక్కసారిగా తలక్రిందులయాయి!

కాంగ్రెస్ పెద్దలకు యిందులో విడ్డూరమేమీ కనిపించదు. కాని యిన్ని పిల్లి మొగ్గలు ప్రజలమనంభ్రమంలో ముంచెత్తుతున్నాయి. దీనికి సంబంధించిన వారందరూ కొన్ని ప్రశ్నలకు సజావైన జవాబులు చెపితే బాగుండును. ఒకటి: మిత్రా రాజీనామాను అధిష్ఠానవర్గం ఆమోదించిన తర్వాత కూడా, అగ్రనాయకుల నిర్ణయం తెలిసి కూడా. అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అలా ఎందుకు తీర్మానించింది? అధిష్ఠానవర్గం వారి నిర్ణయాన్ని అతిక్రమించినట్లేనా? రెండు: ఈ తతంగంలో మిత్రాగారి పాత్రి ఏమిటి? పదవీ విరమణకు నిజంగా నిశ్చయించుకుంటే, పార్టీ సమావేశంలో సభ్యులకు తన సంకల్పాన్ని ఖచ్చితంగా ఎందుకు చెప్పలేదు? అంతమనఃక్లేశంపొంది, పదవిలో ఉండడానికి అనర్హుడనని ప్రకటించాక, తీర్మానం పట్లమౌనంవహించడమేమిటి? మెజారిటీ సభ్యుల అభిమతం అలా ఉందనడంలో అర్థం లేదు. మెజారిటీకీ రాజీనామాకూ సంబంధం లేదు. నైతికమైన ఒక ఆశయం వల్ల ప్రోద్బలింపబడి రాజీనామా చేసారు. ఇంతట్లోనే ఆ కారణం హరించి పోయిందా?— ఇవన్నీ ప్రశ్నలు. ఐతే కాంగ్రెస్ పెద్దల అంతరాత్మలను ఇవేవీ బాధించవు!

ఇప్పుడు అధిష్ఠానవర్గం ఏం చేస్తుంది? నిర్ణయాన్ని చల్లగా ఉపసంహరించుకుంటుందా? పుట్టెడు అభియోగాలున్న మిత్రాను పదవిలో అలాగే కొనసాగనిస్తుందా? ఆ మాత్రానికి రాజీనామాను ఎందుకంగీకరించినట్లు? ఈ ఉదంతం చిన్నపిల్లల ఆటల స్థాయికి దిగజారిపోయింది. ఇలా ఊగిసలాడే నాయకత్వం సత్సంప్రదాయాలను నెలకొల్పడం అసాధ్యం. ఆచరణయిలా ఉన్నంతకాలం, ధర్మపన్నాలు ఎన్ని వల్లించినా వ్యర్థం. అక్టోబరు మొదటి వారంలో కేంద్ర పార్లమెంటరీ బోర్డు యీ సమస్యను నిదానంగా పరిశీలిస్తుందట. సూటియైన యీ సమస్యలో పరిశీలించడాని కేమున్నదో తెలియదు. సమస్యను ఎదుర్కొవడానికియిష్టంలేనప్పుడు కాలహరణం ఉపకరిస్తుంది.

రాజకీయ పర్యావలోకనం

"సభాపుష్పాలతో మెడకు పూదండలు!"

ఉపాధ్యాయులకు పనిగంటలు, పని రోజులు పెంచారు. తగ్గించమని ఉపాధ్యాయ సంఘాలు కొన్నాళ్లుగా ఆందోళన చేస్తున్నాయ్. సదస్సిరా పిలుచాదన్నారు ముఖ్యమంత్రి, విద్యాశాఖ డైరెక్టరు కూడా. సిలబస్ తగ్గాలనుంది. అదంతా ఎలా పూర్తిచేస్తారో చెప్పమని విద్యాశాఖ డైరెక్టర్ ఉపాధ్యాయ సంఘాల్ని ప్రశ్నించారు. అసలు సిలబస్ లోనే లోపం ఉందన్నారు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు.

చేలివిడిచి సాముచేసేరంటె వాస్తవ విషయాల్ని పరిశీలిద్దాం. 2006 రోజులలో సిలబస్ ను పూర్తిచేయలేరా? అంటే చేయగలరు. కాని ప్రస్తుతం చేయలేక పోతున్నారు. దానికి కారణం అశ్రద్ధ కాదు. ప్రభుత్వ, పరిషత్, సమితి పాఠశాలల్లో ఉపాధ్యాయులకు దాదాపు జాస్తి. తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయులకూ గుమస్తాలకూ చాలా చోట్ల తేడాలేదు. జంటనగరాల పరిస్థితికాస్త మెరుగు కొంతెంసేపు ఈ నగరాల్ని వదలేసి జిల్లాలకు పోయిచూస్తే సిలబస్ ఎందుకు పూర్తిచేయలేక పోతున్నారో తెలుస్తుంది.

తెలంగాణాలోని పాఠశాలల్లో ప్రతి ఉపాధ్యాయునికీ ఏదోక అదనపుబాధ్యత వుంటుంది. హెడ్మాస్టర్ ఒక హెడ్ గుమాస్తా అయితే, యితర ఉపాధ్యాయులు గుమస్తాలు, వారికేటాయించిన పనులు పూర్తి చేయకపోతే చాలాచిక్కులొస్తయ్. ఈ అదనపు బాధ్యతలు అనేకం, కొన్ని ప్రతి క్లాస్ టీచరూ విద్యార్థుల దగ్గర నెలవారీఫీజులు వసూలు చేయాలి. ఎప్పటికప్పుడు విద్యార్థులకు సంబంధించిన వర్గం, నెమ్మదిగిన వివరాలు మొదలైనవి అందజేస్తుండాలి. సాంస్కృతిక కార్యక్రమాలు, అలంకరణ, ఊరేగింపులు, ఎన్.సి.సి, స్కౌట్ లేదా గైడ్, లైబ్రరీ యివన్నీ ఒక్కొక్క ఉపాధ్యాయుడూవంతుకొని, ముఖ్యంగా ఆ పనులు చేస్తుండాలి. ఇవిగాక పల్లె ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాల బిల్లులు తయారు చెయ్యటం, పాఠశాల జమాఖర్చులు సరిచూడటం ఉపాధ్యాయులే చేసారు. ఈ అదనపు పనులు చేసినందువలన ఉపాధ్యాయులకు అదనంగా ఏమీ ముట్టజెప్పరు సరిగదా లోపం వస్తే చీవాట్లు మాత్రం తప్పనిసరి. అందుకే బదిలీ అయిన ప్రతి ఉపాధ్యాయునకు కొద్దో గొప్పో చేతి చిలుంవదులుతూనే వుంటుంది. అందువలన చదువు కంటె ఈ అదనపు భారాన్ని మోయటంలో ఉపాధ్యాయుడు కడు జాగరూకుడై వుంటాడు. చదువు విషయం ఎవరికి కావాలి? పరిపాలన సరిగా వుంటే అధికారులకు తృప్తి!

జంటనగరాల్ని మినహాయిస్తే, మిగిలిన చోట్ల పాఠశాలలు అన్ని సమావేశాలకూ, సభలకూ, నిలయాలు. గ్రామంలో సౌకర్యంగా వుండేది పాఠశాల గనుక అందరూ పాఠశాలనే కోరతారు. అలాజరిగే సమావేశాలు ఏర్పాట్లకై టీచరే పనిచేయాలి! అదేలా ఉంచండి.

సంవత్సరానికి పాఠశాలలు జరపాల్సిన అదనపు ఉత్సవాలు, కార్యక్రమాలెన్ని? ప్రధానంగా జాతీయ దినోత్సవాలైన ఆగస్టు 15, జనవరి 26 అయితే ఎవరికే అభ్యంతరం వుండదు. కాని ప్రభుత్వ కార్యక్రమాలన్నీ పాఠశాలల్లోనే జరగాలి. ఇతర కార్యాలయాలు జరపాల్సినవికూడా, జనంరారు గనుక, ఆయా అధికారులు హెడ్మాస్టర్ను కోరినే, పాఠశాల నడిచి పోయేందుకై ఆయన తన స్కూలును వాడుకొనేస్తాడు, లేకుంటే అనేకవిధాలైన ఒత్తిళ్లు గడాఉదాహరణకుఈగలనివారణ వారోత్సవం, చేనేత సహకార సప్తాహం, పంచవర్ష ప్రణాళిక వారోత్సవం, పశ్చంచ ఆరోగ్య దినోత్సవం, యింకా వాయకుల జన్మదినోత్సవాలు, వర్ధంతులు యివిగాక మధ్యలోవచ్చే కార్యక్రమాలు యివన్నీ పాఠశాలలు జరపాలి. ఈ కార్యక్రమాలన్నిటికీ టీచర్లు "ఇన్ ఛార్జి"గావుండి జయప్రదం చెయ్యాలి. అధికారులకూ, గ్రామ నాయకులకూ కోపం రాకుండా ఉపాధ్యాయులు మసలుకోవాలి.

ఇవిగాక యిటీవల మన విద్యా చేత్తలు ఆలోచించి ప్రవేశపెట్టిన వెలవారీపరీక్షలొకటి. ఒక్కొక్క ఉపాధ్యాయుడూ ప్రతి నెలా సుమారు 250 మంది విద్యార్థులకు పరీక్ష పెట్టి, ఆపేపర్లు దిద్ది మార్కులు రికార్డులో వేస్తూవుండాలంటే సిలబస్ ఎలా పూర్తి అవుతుంది! దీనివలన పరోక్షంగా టీచర్లలో చిత్తశుద్ధి పోగొట్టటమే జరుగుతున్నది.

మరో దాగుణమైన విషయం: తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలల్లో విషయానుగుణంగా బోధించే ఉపాధ్యాయులు నియమించబడటం లేదు. ఒక పాఠశాలకు ఎంతమంది ఉపాధ్యాయులు అయే విషయాన్ని బోధించాలనే కావాలో ఎవరికీ పట్టదు. ఉన్న పోస్టులలో నింపేస్తారు. అంతే. ఫలితం? "తెలుగు" వాళ్లు ఆంగ్లం "లెక్కల్" వాళ్లు సైన్సు, ఈ విధంగా అలవాటు లేకపోయినా, తప్పనిసరై ఏదో విధంగా బండి నడిపిస్తున్నారు అలాంటప్పుడు సిలబస్ కుపరిధంగా న్యాయం చేయగలరు ఎవరు?

ఎన్నికలతో సేవోపాధ్యాయులు కావాలి ప్రభుత్వం ఏపథకం పెట్టినా ముందు ఉపాధ్యాయులే దృష్టిలో వుంటారు. నిర్బంధ పొదుపు వాటా తప్పని సరిగా చెయ్యాలి మొన్న వేసవిలో పంచాయతీ ఎన్నికలు జరిగితే తమ స్వగ్రామాలకు వెళ్ళిన ఉపాధ్యాయుల్ని సైతం పిలిపించారు! వినిమయదార్ల సహకార సంఘాలు పెడితే, అందులో మాత్రం పరిషత్ చే నియమించబడిన ఉపాధ్యాయులకు సౌకర్యంలేదు వైద్యశాలల్లో స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు వైద్య సౌకర్యం యివ్వరు. జీతాలు పెంచరు సౌలభ్యాలు వుండవు. కాని అన్నిటికీ టీచర్లే అవుతికావాలి.

అందుకే టీచర్ల వృత్తి ఆకర్షణీయంగా లేదు. విద్యావిధానాలు విఫలమౌతున్నయ్.

కనుక టీచర్లను గుమస్తాలుగా వాడటం మానెయ్యాలి. అయిన దానికి కాని దానికి ఉపాధ్యాయుల్ని పిలవక, వారికి గల అదనపు భారాల్ని తొలగించాలి. పైకి కేవలం ఉపాధ్యాయుల్ని పొగుడ్తూ, ఆచరణలో వారిని కించపరచటం, ఎప్పుడో ఏదో చేస్తామనటం "సభా ప్రసూనముల్ పూసిన మీమెడకు పూలదండ"అన్నట్లే! ఈ భారాలన్నీ తొలగిస్తే 200 రోజుల్లో సిలబస్ పూర్తి చేయలేరా?

ఎన్. శూలపాణి

మిత్రాపదవిలో కొనసాగరాదని ఢిల్లీ సదస్సు అభ్యర్థన

రాష్ట్రపతి, ప్రధాని వద్దకు ప్రతినిధివర్గం పంపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పి.టి.ఐ) శ్రీ బిరేన్ మిత్రా ఒరిస్సా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగకుండా నివారించవలసిన అవసరాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి పొక్కిచెప్పే నిమిత్తం ఆదివారం కృపలానీ నాయకత్వంలో ప్రతినిధివర్గాన్ని తీసుకువెళ్ళడానికి రాజకీయ రంగంలో అపీతి దార్లుల్లోదేశపు అఖిల భారత మహాసభ ఆయనకు అధికారం ఇచ్చింది రెండు రోజులుగా ఇక్కడ జరిగిన ఈ సభ నిన్న సమాప్తమైంది.

శ్రీ బిరేన్ మిత్రాపై వచ్చిన ఆరోపణల విషయంలో తుదినిర్ణయం జరగలేదని మహాసభ ఆమోదించిన తీర్మానంలో పేర్కొంటూ, ఈ ఆరోపణలపై వెంటనే దర్యాప్తు జరపాలనికోరారు.

రాజస్థాన్, మైసూరు రాష్ట్రాల ముఖ్యమంత్రులపై ఆరోపణల విషయంలో దర్యాప్తు జరిపి, నివేదిక సమర్పించడానికై ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడానికి కూడా ఆచార్య కృపలానీకి మహాసభ అధికారంఇచ్చింది

ఈతీర్మానాన్ని పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎ.డి. మణి ప్రతిపాదించారు. పార్లమెంట్, రాష్ట్రశాసనసభలలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలకు చెందిన కొందరు సభ్యులు, జనసంఘం, స్వతంత్రపార్టీ, రిపబ్లికన్ పార్టీలలోని ప్రముఖ సభ్యులు కలసి ఈసభను ఏర్పాటుచేశారు.ఈసభను శాశ్వత సంస్థగా కొనసాగించాలనినిశ్చయించారు.

అవినీతి చర్యలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై దర్యాప్తు జరిపిన అనంతరం తమ అభిప్రాయంలో ప్రభుత్వానికి సమర్పించే నిమిత్తం కేంద్రస్థాయిలో అవినీతినిర్మూలన బోర్డు నలకొల్పడానికి మహాసభ నిర్ణయించింది.

ప్రజాస్వామ్య ఉద్ధరణే పోటీలో ఉద్దేశం

ఫాతిమా జిన్నా వివరణ

కరాచి, సెప్టెంబర్ 21 (రాయిటర్)

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పదవికి పోటీ చేస్తున్నట్టు ఫాతిమాజిన్నా గత రాత్రి ప్రకటించారు.

వేలాది ప్రజలు హర్షధ్వానాల మధ్య ఆమె పై విధంగా ప్రకటించారు.

ప్రజలకు రాజకీయ హక్కులు ఇవ్వడానికి తిరస్కరించడం వల్లనే తిరిగి రాజకీయ రంగంలో ప్రవేశించాలని ఆమె అన్నారు.

ఆమెను జాతీమాతగా అభివర్ణిస్తూ ప్రజలు నినాదాలు చేసారు.

పరోక్ష ఓటింగు పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలని ఆమె అన్నారు.

ఖ్వాజా నిజాముద్దీన్, చౌధురీ మహమ్మద్ అలీలు ప్రసంగిస్తూ జీవితాంతం పాకిస్తాన్ అధ్యక్షుడుగా కొనసాగాలని అయూబ్ చూస్తున్నారని విమర్శించారు.

పోలీస్ శాఖలో పెక్కు మంది విద్యార్థులు మరణించారని మరొకరు పేర్కొన్నారు.

సైనిక సహాయానికై పశ్చిమ రాజ్యాలతో ఒప్పందాలు—శ్రీ యన్.జి. రంగా సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21

నిర్దిష్టమైన ఒప్పందాలను కుదుర్చుకొని, ముఖ్యంగా పశ్చిమరాజ్యాల నుండి సైనిక సహాయాన్ని పొందడానికి భారతదేశం ప్రయత్నించాలని స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగా చేడిక్కడ అన్నారు. ప్రజలకు రక్షణ బడ్జెట్ భారాన్ని తగ్గించడానికి ఇదిచాలా ముఖ్యమని, నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ రంగా అన్నారు.

సోవియట్ యూనియన్‌తోసహా, ప్రపంచంనుండి ఐదారు దేశాలు భారతదేశం సైనిక సహాయాన్ని పొందడానికి తాను వ్యతిరేకిస్తానని ఆయన అన్నారు. సుమారు 70 కోట్ల రూపాయల విలువగల సైనిక పరికరాల సరఫరాకు ఇటీవల రష్యా అంగీకరించడం పట్ల ఆయన హర్షాన్ని ప్రకటించారు. భారతదేశపు అవసరాల దృష్ట్యా యీ సైనిక సహాయం చాలదని, ఒప్పందాల ద్వారా పశ్చిమ దేశాలనుంచి సహాయాన్ని పొందడానికి రష్యా అభ్యంతరం పెట్టదని తాను ఆశిస్తున్నానని శ్రీ రంగా అన్నారు.

వర్ధమాన దేశాలకు సహాయం చేయడంలో సోవియట్ యూనియన్-పశ్చిమ దేశాలు పోటీకి దిగడం పట్ల ఆచార్య రంగా హర్షాన్ని ప్రకటించారు. విదేశాల సహాయాన్ని పొందుపుగా వినియోగించుకోవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

రక్షణవ్యయాన్ని తగ్గించి ఆర్థికాభివృద్ధికి నిధులను కేటాయించడానికి వీలుగా, ఇండియా తన విదేశ విధానాన్ని మార్చుకోవాలని ఆయన అన్నారు.

అధికధరలను గూర్చి ప్రస్తావిస్తూ సమస్యా పరిష్కారానికి శ్రీ రంగా కొన్ని సూచనలను చేశారు. లోటు, దారిద్ర్య విధానం పోవాలి. ప్రభుత్వం పెద్దమొత్తాలను రుణాలుగా సేకరించడం మానాలి. ఆదికోత్పత్తి ప్రోత్సాహం కల్పించడానికిగాను రైతులకు లాభసాటిధరలను కల్పించాలి. రైతులకు ఉదారంగా రుణాలయిచ్చే విధానాన్ని అవలంబించాలి. ఎగైత్ డ్యూటీ, భూమిశిస్తువంటి వ్యవసాయపన్నులలో 25 శాతం తగ్గింపును ప్రకటించాలి అని ఆయన అన్నారు.

రాజాజీ, ఎన్.జి. రంగా కూడా కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చునని, బీహార్ స్వతంత్రపార్టీ నాయకుడు ఇటీవలచేసిన ప్రకటనను ఆయన దృష్టికి తీసుకురాగా, "అలా జరుగుతుందని నేననుకోను" అని శ్రీరంగా అన్నారు. "అటువంటిది వస్తే నా జరిగేపథంలో బహిరంగంగానే జరుగుతుంద"నికూడా ఆయన అన్నారు.

పరదల కారణంగా తపాలా సంచుల రవాణాకు అవరోధం

(ఆంధ్రభూమి విలేకరి)

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 21

ఇటీవల కురుసిన వర్షాలు పశ్చిమ ప్రాంతంలో వరదలు వచ్చినందువల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రొద్దుటూరుకు చేరవలసిన తపాలా సంచులు, 70 గత శనివారంనాడు రాయదుర్గానుంచి ఇక్కడికి ప్రత్యేకంగా చేరినాయి. కడపజిల్లా తపాలాశాఖ సూపరింటెండెంటు,కడప,ప్రొద్దుటూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ల సహాయంతో ప్రత్యేక వాన్‌లో తీసుకొనివచ్చారు. ప్రొద్దుటూరుకు 5 రోజులవరకు ఉపాధేరక పోవటం ఈ పట్టణ చరిత్రలోకని విని ఎరుగని సంఘటన.

హుజూరాబాద్‌లో మరో చౌకడిపోకు ఆందోళన

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, సెప్టెంబర్ 21

హుజూరాబాద్‌లో మరో చౌకధరదుకాణాన్ని వెలకొల్పవలసినదిగా కోరుతూ ప్రజలు ఇటీవల ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపునకు కాంగ్రెసు సభ్యుడు శ్రీ భువనసింగ్, యువజన మండలి అధ్యక్షుడు శ్రీ పెంటారావు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఉన్న ఒక్క చౌకదుకాణంవల్ల ప్రజలందరికీ ఆహారధాన్యాలు సరఫరాకావడం లేదని వారు పేర్కొన్నారు.

కమలాపురంలో త్వరలో ప్రసూతి గృహం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

కమలాపురం, సెప్టెంబర్ 21

జిల్లా అధికారులు అతి త్వరలో ఇక్కడ ఒక ప్రసూతి గృహాన్ని ప్రారంభించగలరని, ఈ ప్రసూతి గృహంలో పది పడకలు ఏర్పాటుచేస్తారని తెలుస్తున్నది.

ఈ ఊళ్లో ఆసుపత్రి నిర్మించటానికై ఏసూలుచేసిన తొమ్మిదివేల రూపాయలు హుజూరాబాద్ తహసిల్ ఆఫీసులో ఏ ఉపయోగం లేక నిలువ వున్నాయనీ, భవన నిర్మాణానికి అవసరమయిన మరో వేయిరూపాయిల పేకరణకు ఎవరూ ప్రయత్నించకపోవడం వల్ల నిర్మాణం ప్రారంభంకాలేక పోతున్నదనీ తెలుస్తున్నది.

రాష్ట్రేతర వర్తకులకు ఎక్కువ ధరకు అమ్మితే ప్రభుత్వపరంగా బియ్యం వ్యాపారం

మంత్రి శ్రీ బలరామిరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 21

మన రాష్ట్రంలో బియ్యం అదనంగా పండించే జిల్లాలలో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే హెచ్చు ధరలకు బియ్యం ఖరీదు చేస్తున్నారనీ ఈ పరిస్థితి ఇంకా కొనసాగితే ఒక రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరొక రాష్ట్ర ప్రభుత్వం సరాసరి బియ్యం కొనుగోలు చేయాలనే పద్ధతి ప్రవేశపెట్టవలసి వస్తుందని ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఆంధ్రభూమి ప్రతినిధికి ఇటీవల తెలిపారు.

శ్రీ బలరామిరెడ్డి ఈనెల 19వ తేదీన కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లతో ఆహార పరిస్థితిగురించి చర్చించిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రైతులు తమ వద్దనున్న ధాన్యం వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తున్నారనీ, ఆహార ధాన్యాల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయనీ బియ్యం వ్యాపారస్తులు తమ వద్ద ఉన్న బియ్యాన్ని కంట్రోలు ధరలకై ప్రజలకుపంపిణీ చేయడానికి ముందుకు రావటంలేదని మంత్రి బలరామిరెడ్డి విమర్శించారు. బియ్యం తదితర ఆహార ధాన్యాలు కంట్రోలు ధరలపై విక్రయించక పోతే ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొంటుందని ఆయన మిల్లర్లను హెచ్చరించారు.

రాష్ట్రానికి అవసరమైన ధాన్యాలను గురించి తగిన ఏర్పాట్లు జరిగిన తర్వాత మిగిలిన ధాన్యానికి మాత్రమే ఎగుమతి అనుమతిస్తున్నామని మంత్రి చెప్పారు.

దాదాపు అయిదున్నరలక్షల టన్నుల బియ్యం ఇంతవరకు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయినదనీ, ఇందులో దాదాపు నాలుగు లక్షల టన్నుల వరకు పైవేటు వ్యాపారస్తుల ద్వారా లక్షన్నర టన్నుల వరకు ప్రభుత్వం ద్వారా ఎగుమతి చేయడం జరిగినదనీ భారత ప్రభుత్వ సివిల్ సప్లయి శాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఇంత వరకు రెండు లక్షల టన్నుల ధాన్యం తమ వద్ద నిలువ ఉన్నట్టు రైతులు తెలియజేశారని రైతుల నుండి ఈ నిలువలను గురించిన వివరాలు ఇంకా అందుతూనే ఉన్నాయని తెలియజేశారు.

ఫైనవాణి

ఆహారధాన్యముల కార్డుల పంపిణీవల్ల ఇబ్బందులు

ఆర్యా,

నికిందరాబాద్, సైదరాబాద్ జంట నగరాలలోని ప్రజలకు బియ్యం పంపిణీ నిమిత్తం మూడురకాల కార్డులు ప్రవేశపెట్టారు. వారిలో ఎరుపురంగు కార్డులవారికి వారానికి ఒక పర్యాయం 3 కిలోలు సన్నబియ్యం 3 కిలోల మధ్యరకం బియ్యం, 2 కిలోలుదొడ్డుబియ్యం 5 కిలోలు గోధుమలు, 1/4 కిలో చక్కెర ఇస్తున్నారు. కాని 8, 9, 10 మంది సభ్యులుగల కుటుంబానికి ఈ మిశ్రమబియ్యం మూడురోజులకే సరిపోతున్నాయి. చక్కెర ఒక రోజునకు మాత్రమే సరిపోతుంది. కాబట్టి ఎక్కువమందిగల కుటుంబాలవారు బియ్యంకొరకు మాత్రమేగాక చక్కెర కొరకు కూడా యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి స్థానికజిల్లా కలెక్టరు ఆహార ధాన్యముల పంపిణీలోలోని లోపాలవల్ల ప్రజలు గురియౌతున్న ఇబ్బందులను గుర్తించి, ప్రతికుటుంబానికి ఆకుటుంబములోని సభ్యుల సంఖ్యను అనుసరించి, కావలిసిన్ని బియ్యం, గోధుమలు చక్కెర, పంపిణీ చేయించటానికి సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నర్సా సుబోధకుమార్

నికిందరాబాద్

* * *

న్యూ మిర్జాలగూడాలో చౌక డిపో అవశ్యకత

ఆర్యా,

న్యూ మిర్జాలగూడా, పాత మిర్జాలగూడా, మిల్కా జిగిరి ఇవన్నీ ఒకే ప్రాంతంలో ఉన్నాయి. కాని ఒక ప్రాంతంనుండి మరొక పోటికి రెండేసి మైళ్లు దూరం వుంది. ఇటీవల ప్రభుత్వాధికారులు మల్కాజిగిరిలో ఒక చౌక డిపోను ఏర్పాటు చేసి 20 బస్తాలు బియ్యం మాత్రం సరఫరా చేశారు. పైన పేర్కొనిన మూడు ప్రాంతాల ప్రజలు బియ్యం ఇక్కడనే కొనుక్కోవాలి. ఇరవై బస్తాల బియ్యం మల్కాజిగిరిలో నివశించే ప్రజలకు కూడా సరిపోవటంలేదు. న్యూ మిర్జాలగూడాలో రమారమి 4000 మంది ప్రజలు నివశిస్తున్నారు. ఇక్కడి ప్రజలు బియ్యం కొనుక్కోవటానికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న మల్కాజిగిరికి వెళ్ళవలసి వస్తుంది. పై మూడు ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలలో అధిక సంఖ్యాకులు రైల్వే ఉద్యోగులు. వారు ఆహారధాన్యములను మోండా బజారులో ఖరీదు చేయాలంటే ఒకరోజు ఉద్యోగాలకు సెలవు పెట్టవలసి వస్తుంది. ప్రభుత్వాధికారులు మిర్జాలగూడాలో నివశిస్తున్న ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే ఇక్కడ ఒక చౌక డిపోను ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

రవీంద్ర సంఘం

న్యూ మిర్జాలగూడా

* * *

చౌక డిపోల ద్వారా జొన్నలు, రాగులు పంపిణీకి విజ్ఞప్తి

ఆర్యా,

హైదరాబాదు జిల్లాలోని (కార్మికులు) కూలీలు మొత్తంపైన తెల్ల, పచ్చజొన్నలు, పప్పుదినుసులు ముఖ్యాహారంగా ఉపయోగిస్తున్నారు. వారు బియ్యం అప్పుడప్పుడు వాడతారు. బియ్యం ధరలు పెరగటంవల్ల మధ్యతరగతి ప్రజలు జొన్నలు వాడటం ప్రారంభించారు. అందువల్ల జొన్నల ధర పెరిగిపోతుంది.

తెల్ల జొన్నలు కిలో 1ఱ 75 పైసలు, పచ్చజొన్నలు కిలో 1ఱ 66 పైసలు, రాగులు కిలో 1ఱ 55 పైసలు, పప్పు కిలో 1ఱ రు. 1-05 నుండి రు. 1-15 పైసల వంతున విక్రయిస్తున్నారు. వీటిని తక్కువ ధరలకు కొని అధిక ధరలకు అమ్ముతున్నారు.

బియ్యం ధరలు కంట్రోలు చేయటంవల్ల పెద్ద భూస్వాములు వర్తకులుమాత్రం ప్రయోజనంపొందుతున్నారు. కాని సామాన్య పేదప్రజలు కష్టాలకు గురికావటం తప్పటంలేదు.

జిల్లా కార్మికుల యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఇటీవల ఈ సమస్యను తీవ్రంగా పరిశీలించి కౌకడిపోల ద్వారా బియ్యంతో పాటు జొన్నలు, రాగులు, పప్పులు కూడా పంపిణీ చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చౌక ధరలకు వీటిని వెంటనే సరఫరాచేయించాలని అభ్యర్థిస్తున్నాను

కె. వి. సుదర్శనం

వ్యవసాయకార్మికు

టీచర్ల వేతనాలలో వ్యత్యాసాల నివారణ

విద్యామంత్రుల సమావేశంలో పరిశీలించే సూచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 20 (పి.టి.ఐ.)

ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్ళలో సమానత్వం రూపొందించే సమస్యను గురించి, అఖిల భారత విద్యా శాఖ సర్వీసును నెలకొల్పే విషయాన్ని గురించి కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా వచ్చే నెల బెంగుళూరులో జరిగే వివిధ రాష్ట్రాల విద్యాశాఖ మంత్రుల సమావేశంలో సమాలోచన జరపాలని యోచిస్తున్నారు.

అక్టోబరు 11, 12 తేదీలలో జరిగే విద్యాశాఖ కేంద్ర సలహా బోర్డు సమావేశాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు బెంగుళూరులో రెండురోజులపాటు సమావేశమౌతారు.

వివిధ రాష్ట్రాలలోని ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్ళలో ఉన్నవ్యత్యాసాలు తొలగించి "ఒకే విధంగా సమానత్వం" రూపొందించటానికి అన్ని రాష్ట్రాలు కలసి కట్టుగా కృషిచేయాలని నేడు ఒక ఇంటర్వ్యూలో కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ఎం సి చాగ్లా చెప్పారు

వ్యయంలో 50 శాతం భర్తీ చేయటానికి కేంద్ర ప్రభుత్వం ఇదివరకే కొన్ని గ్రాంట్లు మంజూరు చేసింది అట్టి సహాయాన్ని వినియోగించుకొని కొన్ని రాష్ట్రాలు వెంటనే ఉపాధ్యాయులను నియమించుకోవాలని శ్రీ ఎం. సి. చాగ్లా చెప్పారు.

"ఉపాధ్యాయుల వేతనాలు పెంచించటానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాలి. కొన్ని సంవత్సరాల తరువాత ఈ సహాయం లభించదేమో నన్నే అనుమానాలతో వెనుకాడకూడదు."

రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, వాలగు రాష్ట్రాలు తమ అంగీకారం తెలుపనందువల్ల అఖిల భారత విద్యాసర్వీస్ నియమావళి రచన ఆగిపోయిందని శ్రీ ఎం. సి. చాగ్లా చెప్పారు. కాని అఖిలభారత విద్యా సర్వీసును ఏర్పాటు చేసే విషయంలో నియమావళిని రూపొందించటానికి మాకు రాజ్యసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చునని ఈ వాలుగు రాష్ట్రాలను కూడా కలియకట్టుకు రావాలని కాంక్షిస్తున్నానని విద్యా మంత్రి అన్నారు.

పదహారు నెలల తరువాత జరిగే విద్యాశాఖ కేంద్ర సలహాబోర్డు సమావేశంలో, వివిధ స్థాయిలలో విద్యార్థి సమస్యలను సమీక్షించి విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయటానికి ఆచరణయోగ్యమైన చర్యలను నిర్ణయిస్తారు శాసనగత పరిజ్ఞానశాలలలో విద్యారంగంలో అరిచే బోర్డు విధానాలను గురించి, లక్ష్యాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

శాస్త్ర విద్యా బోధన, వయోజన విద్యా ప్రచార కార్యక్రమాలను పటిష్టం చేయటానికి, సెకండరీ విద్యా దశలో ఎంతవరకు విద్యాశాఖ యంత్రాంగాన్ని విస్తృతం చేయవచ్చుననే విషయాన్ని గురించి కూడా పరిశీలిస్తారు.

విద్యాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే కేంద్ర విద్యాశాఖ ప్రతిపాదనను కూడా సలహాబోర్డు పరిశీలనకు పంపుతారు.

విద్యాశాఖ కేంద్ర సలహాబోర్డుసమావేశానికి పూర్వం విద్యాశాఖ డైరెక్టర్ల బోర్డు యొక్క వివిధ స్థాయి సంఘాలు విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి. ఎస్. కోల్ అధ్యక్షత క్రింద అక్టోబర్ 8,9,10 తేదీలలో సమావేశాలు జరుగుతాయి.

మెదక్ జిల్లా సహకార శాఖఅధికార్ల సమావేశం

సంగారెడ్డి, సెప్టెంబర్ 19 (పి. యస్. యస్)

ఈ నెల 16 వ తేదీన జేసీస్ లైసెన్సింగు స్కూలు ఆవరణలో మెదక్ జిల్లా సహకారశాఖ విస్తరణ అధికార్ల సమావేశం జరిగింది. సంగారెడ్డి సహకార బ్యాంక్ అధ్యక్షులు శ్రీ బి. వరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ భాదర్ అలీ ఖాన్ సభలో ప్రసంగిస్తూ సహకార ఉద్యమం ఒక ఉద్యమం మాత్రమే కాదని అది ఒక జీవన విధానమని పస్తుతం కేవలం ఒక ఋణ పరపతి విభాగంపట్ల మాత్రమే శ్రద్ధవహించి మిగతాలను నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదని, అధికార్లు తమ కార్యకలాపాలను గుర్తించి ఇతర రంగాలలో సహకారోద్యమ వ్యాప్తికి చేయాలని ఉద్బోధించారు.

జీవన వ్యయసూచిని రూపొందించడానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (యు ఎన్ ఐ)

రాష్ట్రంలోని వివిధప్రాంతాల జీవన వ్యయ సూచికలను నిర్ధారించేయటంలో సలహా ఇవ్వటానికి, నర్దుబాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించింది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్ శ్రీ గుస్. వి. అయ్యర్ ఈ కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ గణాంకశాఖ అధిపతి శ్రీ కె. భాగభూషణం ఇండియన్ లీఫ్ టొబాకో డెవలెప్‌మెంట్ కంపెనీ పర్సనల్ మేనేజర్ శ్రీ రామానందరావు, విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ వి. ఎస్. మహదేవ్ సింగులు సభ్యులుగా నియామకమయారు.

రాష్ట్ర అర్థగణాంకశాఖవారు నిర్ధరించిన వస్తుతతీవన వ్యయ సూచికసంఖ్య సక్రమంగా లేదని వివిధ కేంద్రాలలో సంఖ్యలసేకరణ ఒకేమాత్రం పైగానీ ఒకే ప్రాతిపదికపైగానీ జరుగలేదన్న కార్మికసంఘాల ఆక్షేపణను పురస్కరించుకొని ప్రభుత్వం ఈ నిపుణుల కమిటీని నియమించింది.

మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల్లో ఇటువంటి నిపుణుల కమిటీలు పనిచేస్తున్నాయి.

ఈ నిపుణుల కమిటీని నియమించటానికి పూర్వం గణాంకశాఖవారు 1960 సంవత్సర-ప్రాతిపదికగా నిర్ధరించిన ప్రకటించిన జీవన వ్యయ సూచిక పట్టీలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించింది.

అక్టోబరు మొదటితేదీనుండి ఈకమిటీ పనిచేయటం ప్రారంభిస్తుంది. డిసెంబర్ నెలాఖరులోగానీ వేదిక సమర్పిస్తుందిఒక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఈ నిపుణుల కమిటీకి కార్యదర్శిగా పనిచేస్తారు.

మొగల్ చక్రవర్తుల నాటి వెండి నాణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (పి. టి ఐ)

జహాంగీర్, షాజహాన్, ఔరంగజేబు చక్రవర్తులు విడుదల చేసిన 48 వెండి నాణెములను భారత పురాతత్వ పరిశోధనశాఖ గుజరాత్‌లోని మెహసానా కలక్టర్ నుండి స్వీకరించింది.

ఈ నాణెములు కటోసాన్ గ్రామంలో వున్నట్టు గ్రామంలో కనుగొన్నారు

పటా, అహమదాబాద్, సూరత్, లాహోర్ లలోని టంకసాలలో ఇవి తయారైనట్టు నిర్ధారించారు.

భారత పురాతత్వశాఖ అధికారి ఒకరు మధ్యప్రదేశ్‌లోని తూర్పు మి నార్ జిల్లా ఫోన్నెనర్ లో 7 బుద్ధుని కాంస్య విగ్రహాలతోపాటు 5 శిలాస్థంభాలు ఉన్నట్టు కనుగొన్నారు. వీటిలో కొన్ని 5 శతాబ్దాల క్రితంనాటి విగ్రహాలనీ, వాటిపై వున్న శాసనాలు బ్రాహ్మీ లిపిలో వున్నట్టు గాను గుర్తించారు.

అధికారులమనే పేరుతో నగల అపహరణకు యత్నం: ఇద్దరిఅరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

నెల్లూరు, సెప్టెంబర్ 20

ఈనెల 16వ తేదీరాత్రి వేళ కమతం సుబ్బారావు అనువ్యక్తిని మోసగించి ఇరవై వేల రూపాయల విలువచేసే నగలను, ఐదువేల రూపాయల నగదును కాజేయటానికి ప్రయత్నించారనే నేరంపై నెల్లూరుకు చెందిన పిట్టల వెంకటమబ్బయ్య, నేలటూరు వంశాన గోపాల్, కృష్ణా జిల్లాకుచెందిన కిస్సా ప్రకాశరావు, కొవ్వూరుకాలూకా భట్రకాగొల్లు వాస్తవ్యుడు శాకు సుందరరావు అను నలగురువ్యక్తులను యీనెల 17వ తేదీన పోలీసులు అరెస్టుచేశారు.

తాము భారత ప్రభుత్వ ఆర్థికశాఖకు చెందిన వారమని చెబుతూ ఒకదొంగ వారంటును చూపి నగలను విలువగల వస్త్రాలను వారు దళలు పరచుకొన్నారు. తలోగా ఈ ముఠాను అనుమానించిన కొందరు ఆలూరు పోలీసులకు ఈ వార్త అందజేశారు. దానిపై పోలీసులు రావడంతో ఈ ముఠా ప్రయత్నం విఫలమయింది. పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేశారు.

పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు

ట్రాన్సుపోర్టు కంపెనీ మాజీ మేనేజర్ అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాదు, సెప్టెంబర్ 20

650 రూపాయలు దుర్వినియోగం, నమ్మక ద్రోహం అరోపణపై విజయవాడ వెంకటేశ్వర ట్రాన్సుపోర్టు కంపెనీవారి మద్రాసుశాఖ మాజీ మేనేజర్ టి. గణపతిని మార్కెట్ పోలీసు స్టేషన్‌కు చెందిన డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. వై. కృష్ణమూర్తి నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

ముద్దాయి చిదంబరం వాస్తవ్యుడని 1962-63 సంవత్సర కాలంలో వై ట్రాన్సుపోర్టు కంపెనీ సికిందరాబాదు శాఖ మేనేజర్ గా పని చేశాడని తెలుస్తుంది.

ముద్దాయి గణపతిని అయిదవ సిటీ మేజిస్ట్రేట్ శ్రీ వి. రామకృష్ణ ఎదుట హాజరు పరచిన తర్వాత పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

ధాన్య వ్యాపార సంస్థ స్థాపన పట్ల వర్తక సంఘాల సమాఖ్య వ్యతిరేకత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 పి. టి. ఐ.

ఆహారధాన్యాల ప్రభుత్వ వ్యాపార సంస్థ స్థాపన ప్రతిపాదనపట్ల అఖిల భారత ఆహార ధాన్య వర్తకసంఘాల సమాఖ్య నేడు తీవ్ర వ్యతిరేకత ప్రకటించింది.

ఈ ప్రతిపాదనను విరమించుకొని ఆహార ధాన్యాల పంపిణీలో వర్తకులను నుండి సహకారం పొందడానికియత్నించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సమాఖ్య ప్రత్యేక సమావేశం ఒకతీర్మానం ఆమోదించింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం హసీమ్ ప్రేమ్‌జీసమావేశానికి అధ్యక్షత వహించారు. దేశం వివిధ ప్రాంతాల నుండి 800మంది ప్రతినిధులుహాజరైనారని సమాఖ్య ప్రతినిధి చెప్పారు.

ప్రభుత్వ ఆహార విధానంలోని లోపాలను కప్పిపుచ్చుకొనే నిమిత్తం, దేశంలో ఆహారధాన్యాల కొరత, ధరల పెరుగుదలకు బాధ్యతను వర్తకులపై రుద్దడానికి ప్రభుత్వం యిత్నిమ్తున్నదని శ్రీ ప్రేమ్‌జీ ఆరోపించారు.

ఇటీవలి నెలలో ధరలపెరుగుదలకు ఉత్పత్తి తగ్గుదల, ద్రవ్యోల్బణం, వ్యాపారరంగంలో లోపభూయిష్టమైన విధానాలను ప్రభుత్వం అమలుపరచడం కారణాలని శ్రీ ప్రేమ్‌జీ తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామంగా దాపోర్‌గ్రామం ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20

మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాకు చెందిన దాపోర్ గ్రామాన్ని 1963-64 సంవత్సరంలో అఖిలభారత స్థాయిలో ఉత్తమ గ్రామంగా కేంద్ర సమాజాభివృద్ధి సహకారమంత్రిత్వశాఖ నియమించిన సెలెక్షన్ కమిటీ ఎన్నిక చేసింది.

ఈ పదాది కేంద్రపాలిత ప్రాంత స్థాయిలో ఉత్తమ గ్రామంగా పాండిచేరి ప్రాంతంలోని కరైకాల్ బ్లాక్ లోనికి లయరీ కమిటీ నిర్ణయించింది.

దాపోర్ గ్రామంలో నివసిస్తున్న రైతులుటుంబాలు మేలురకపు విత్తనాలను వినియోగిస్తున్నారు. వీరందరు సహకార సంస్థలలో సభ్యత్వం కలిగి వున్నారు. ఈ గ్రామం కూరగాయలు పండించడంలోను, కోళ్ళ పెంపకంలోను అభివృద్ధిని సాధించింది కిలయార్ గ్రామస్థులు నీటి వనరులను సూటికి నూరుపాళ్ళు వినియోగించుకొని తమ ప్రాంతాలలో 91శాతం మేరకు పచ్చి ఎరువు పాడే ప్రదేశంగా రూపొందించారు. రెండు గ్రామాలలో భారీఎత్తున ఫెర్టిలైజర్లను వాడడం జరిగింది.

ప్రాక్పశ్చిమాల మధ్య అంగీకార సాధనకు అలీన రాజ్యాల కృషి

నిరాయుధీకరణ చర్చలపై ఆర్. కె. నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (పి.టి.ఐ.)

అంతర్జాతీయ వర్యవేక్షణలో సాధారణ, సంపూర్ణ నిరాయుధీకరణను అమలుపరచడానికి ఇండియా, మరి నీడు అలీన రాజ్యాలూ నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు చేశాయని జెనీవా సభకు హాజరైన భారత ప్రతినిధి వర్గాధ్యక్షుడు శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న ఇక్కడ తెలిపారు.

ఈ ప్రతిపాదనలను పాశ్చాత్యరాజ్యాలు నిరాకరించలేదని ఆయన అన్నారు. కొన్ని ప్రతిపాదనలపట్ల అమెరికా సముఖత చూపితే, మరి కొన్ని ప్రతిపాదనలకు రష్యా సముఖత చూపినదని పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

జెనీవాలో జరిగిన నిరాయుధీకరణ మహాసభలో ఎటువంటి ఒప్పందం కుదరనప్పటికీ, అణ్యస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక వలె సమావేశానికి కొనవల ఒప్పందం కుదుర్చుకోవడానికి వలసిన పరిస్థితి కల్పించడం జరిగినదని ఆయన అన్నారు.

ఈ మహాసభలో ఎని మిది అలీన రాజ్యాలు చేసిన ప్రతిపాదనలపై అలీన రాజ్యాల మహాసభ కూడా చర్చిస్తుందని ఆయన తెలిపారు.

జర్మనీ సమస్యపై పరిశీలనకు ఉపసంఘం

పగ్వాష్ మహాసభ నిర్ణయం

కార్లవిహారి (టోక్లా వేకియా, సెప్టెంబర్ 20 (రాయిటర్)

జర్మనీ సమస్యను పరిశీలించే నిమిత్తం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని పగ్వాష్ తరహా అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల 18వ సమావేశం నిర్ణయించినట్టు మహాసభ వర్గాలవారు నిన్న తెలిపారు.

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై పరిశీలన జరిపిన ఈ సమావేశం నిన్నటితో ముగిసింది ప్రపంచ శాంతిసంస్థాపనకు కృషిచేసే నిమిత్తం వివిధ దేశాల శాస్త్రజ్ఞులు తొలిసారిగా నొవాస్కోటియా లోని పగ్వాష్ వద్ద సమావేశం కావడంతో ఈ మహాసభకు ఈ పేరు వచ్చింది

ఈ పరిశీలక సంఘ సమావేశం ప్రాగులో రేపు జరుగుతుంది అమెరికా రష్యాలకు చెందిన శాస్త్రజ్ఞులు కూడా ఈ సంఘంలో ఉంటారు.

రాజకీయ సాంకేతిక విషయాలను పరిశీలించే నిమిత్తం మరికొన్ని సంఘాలను కూడా ఏర్పాటు చేయవచ్చని మహాసభ వర్గాలవారు అన్నారు.

విపత్కరముల ప్రయోగ విషయంపై పరిశీలన జరిపే నిమిత్తం మరో ఉప సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చని చెకోస్లవేకియా సైన్స్ అకాడమీ ఉపాధ్యక్షుడు ప్రొ పి వర్ ఇవాన్ మాలెక్ అన్నారు.

వచ్చే ఫిబ్రవరిలో ప్రపంచ మత మహాసభ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (పి టి. ఐ)

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 26వ తేదీ నుండి మూడురోజులపాటు ఢిల్లీలో ప్రపంచ మత మహాసభ జరుగుతుంది.

ఇండియాలో ఎరువుల ఉత్పత్తి పెంపొందించడానికై అమెరికన్ సంస్థల తోడ్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20

ఇండియాలో ఎరువుల ఉత్పత్తిని పెద్దమొత్తాన పెంచటానికి అమెరికన్ ప్రయివేటు పరిశ్రమలవారు చేసిన ప్రతిపాదనల విషయంలో మంచి అభివృద్ధి జరిగినట్టు తెలుస్తున్నది.

లేమెన్ బ్రదర్స్ సంస్థ సీనియర్ పార్టనర్ జనరల్ బూసియస్ డి క్లైటెక్టెల్ కార్పొరేషన్ అధ్యక్షుడు స్టీవెన్ క్లెటెల్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియా ప్రభుత్వాధికారులు చూపిన సానుభూతితో కూడిన అవగాహన తమకు "చాల సంతోషం" కలించిందిన్నారు.

"ఇండియా భవిష్యత్తుపట్ల, దాని రాజకీయ, ఆర్థిక సుస్థిరతపట్ల మాకు విశ్వాసం పూర్తిగా ఉన్నది గనుకనే నేనూ శ్రీ క్లెటెల్ ఇక్కడికి వచ్చాము" అన్నారు జనరల్ క్లే.

"ఇండియా అభివృద్ధికి మూలధనం అవసరం గురించి చెబుతూ ఆయన అమెరికన్ ప్రవేటు రంగంనుంచి పెద్ద మొత్తంలో అది లభించగలదన్నారు.

ఈ అమెరికన్ వ్యాపారస్తు లిద్దరూ ఇండియా ప్రభుత్వానికి ఎరువుల పరిశ్రమల గురించి కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఏటా పరిలక్షల టన్నుల నత్రజని ఎరువులను ఉత్పత్తి చేయగల అయిదు పెద్ద ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పటానికి 50 కోట్ల డాలర్లు (240 కోట్ల రూపాయలు) పెట్టుబడి నిమిత్తం ఒక ఉమ్మడి కార్పొరేషన్‌ను నెలకొల్పదగునని వీరు సూచించారు

"ఈ పథకంలో, పబ్లిక్ ప్రయివేటు రంగాలు రెండు ఉత్పత్తి కారకంగా యిలువవచ్చు"నని జనరల్ క్లే అన్నారు.

ఈవిధంగా ఏర్పాటుఅయ్యే కార్పొరేషన్‌లో ఇండియా ప్రభుత్వం ఇండియాలోని ప్రయివేటు పారిశ్రామిక సంస్థలు కొన్ని అమెరికన్ కంపెనీలవారు మరికొన్ని ఉంటారు విదేశీ అమెరికన్ వ్యక్తులుకూడా ఉండవచ్చు

"ఇండియా ప్రభుత్వం అనుమతించిన రెండున్నర సంవత్సరాలలో ఈ కొత్త ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయి ఎరువుల ఉత్పత్తిని పారంభించవలసి మా నమ్మకం" అన్నారాయన

ఈ ఫ్యాక్టరీలకు ఇండియాలోతయారైన యంత్రాలను సాధ్యమైనంతవరకు వినియోగించుకోవటం ఈ కార్పొరేషన్ ఉద్దేశ్యం. భారతీయ సిబ్బందికి తగు శిక్షణకు సంబంధించిన ఆధునిక సాంకేతిక దశలలో శిక్షణ సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతుంది

ఇండియా ప్రభుత్వం కొలిక్ పెట్రోల్ కార్పొరేషన్ వారు ఇండియాలో ఈ ఫ్యాక్టరీలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందో పరిశీలన ప్రాంతంలోనూ కూడా ఫ్యాక్టరీల నిర్మాణానికి అయ్యే వ్యయం ఎరువుల గిట్టుబాటు ధరలు తగిన ముడి పదార్థాలు గురించి కూడా వీరు పరిశీలన చేస్తారు సహజవాయువు, బొగ్గు శుద్ధిచేసిన గ్యాస్ వగైరాలు నుంచి మిశ్రమ ఎరువులు తయారు చేస్తారు.

ఈ పరిశీలన ఈ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది. జనరల్ క్లే, శ్రీ క్లెటెల్ 1966జనవరిలో ఉమ్మడి కార్పొరేషన్ స్థాపన గురించిన ప్రతిపాదన వివరాలను అందజేస్తారు. అవి తమకు అందగానే పరిశీలించగలమని ఇండియా ప్రభుత్వం మాట ఇచ్చింది.

ఈకొత్త యంత్రాలలో భారీ ఉత్పత్తివల్ల ఖర్చు కలిసివచ్చే విధానం అవలంబించ జరుగుతుంది గనుక అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరిస్తారు గనుక ఇక్కడ తయారయ్యే ఎరువులు చౌకధరకు గిట్టవచ్చునని జనరల్ క్లే నమ్ముతున్నారు. వర్షాంతంలో మరేదేశంలో తయారయే ఎరువులతో సమాన ధరతో ఇవి పోటీ చేయగలవని ఆగిన నమ్మకం ఇప్పటి ధరలకంటే తక్కువలో రైతులకు ఎరువులు లభించేలాటానికి మనస్ఫూర్తిగా ప్రయత్నియచేస్తారు.

జనవరిలో తాము చేయనున్న ప్రతిపాదనలు పూర్తిగా ఇండియా ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా" ఉండగలదన్నారు జనరల్ క్లే

"ఇండియా ప్రభుత్వమూ, ప్రజలూ, అమెరికన్ ప్రయివేటు పరిశ్రమలూ కలిసిన ఉభయ కారకమైన భాగస్వామ్యంగా ఉండాలన్న దృష్టిలోని దీని చూస్తున్నాము అన్నారాయన.

అమెరికన్ ప్రజలు ఈ కార్పొరేషన్‌లో తమ్మటి పెట్టుబడులు పెట్టటానికి ముందుకు వస్తారని తాను భావిస్తున్నట్టు శ్రీ క్లెటెల్ చెప్పారు అమెరికన్ ప్రజలు వాటాలు కొన్న, కొనగల వ్యాపార కార్పొరేషన్ ఏదీ ఇప్పటి వరకు ఇండియాలో లేదు.

మిర్యాలగూడకి నగర కాంగ్రెస్ సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (ఎ. ఎన్. ఎస్)

సుల్తాన్ బజార్ లో అర్థరాత్రి మాజీ మంత్రి శ్రీ నిన్నజరిగిన నగర కాంగ్రెస్ కమిటీ సమావేశం కమిటీఉపాధ్యక్షులు శ్రీ కేశవ ప్రసాద్ మిర్యాలగూడకి సంతాపం ప్రకటించింది సమావేశానికి శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఎ. పి. సి. సి. ఉపాధ్యక్షులు శ్రీ వి. రాజు (రాష్ట్ర) అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్ శ్రీ బి. రామదేవ్ పండిత పరేంద్రగౌడ్ పసాద్ మిర్యాలగూడ సేవాని రతికి తోడ్పాటు అన్నారు సమావేశంలో ప్రసంగించారు. సమావేశ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ శ్రీమిర్యాలగూడ తాత్కాలికాధ్యక్షుడుగా పనిచేసిన పాత్రను ప్రస్తావించి ఆయన మృతి వల్ల కాంగ్రెస్ సంస్థ ఒక ప్రముఖ వ్యక్తిని కోల్పోయిందన్నారు.

ఆలిండియా రేడియో, హైదరాబాద్

తెలుగులో ప్రోగ్రామ్ అసిస్టెంట్ల ఉద్యోగాలకు, భాషేతర ప్రదేశాలవారు ఫ్రీలాన్స్ ఆర్టిస్టులుగా నియమించడానికి పెట్టుకున్న జాబితాలో పేరు నమోదుకానికి దరఖాస్తులు కోరబడుతున్నవి ఒకొక్క దఫా మూడేళ్ళ గడువుపరిమితిని మించని కాలానికి కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగాలకు నియామకం జరుగుతుంది. కాంట్రాక్టును పొడిగించవచ్చును. నెలకు 150 రూపాయల నుండి 800 రూపాయల వరకు మొత్తంజీతం ఉంటుంది. ప్రత్యక్షమైన సందర్భాలలో, ఎక్కువ జీతం ఇవ్వడమనే విషయాన్ని పరిశీలిస్తారు. విధిగా ఉండవలసిన అర్హతలు: (ఎ) గ్రాడ్యుయేట్ స్థాయి కంటే, సరైన ఉత్తీర్ణత. (బి) సంతృప్తికరమైన స్థాయివరకు సాధారణ విద్యా యోగ్యత యూనివర్శిటీ డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత అభిలషణీయం. (సి) తెలుగుభాషలో ప్రావీణ్యం. ప్రోగ్రామ్ అసిస్టెంట్లను తయారు చేసుకోగలిగిన సమర్థత. (డి) భారతీయ సంగీతం వాటగం పాడిశాస్త్రాలలో ప్రవేశం. అభిరుచి. అభిలషణీయం: ఏదైనా మరొక భారత దేశీయభాషలో ప్రవేశం. లేదా వాగ్రరీతిపై పరిజ్ఞానం. వయస్సు: 20 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలి. ఉన్నత విద్యార్హతలు కలిగినవారి విషయంలో గరిష్ఠ వయోపరిమితిని సడలించవచ్చును. ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్ నిర్ణయించిన పరీక్ష లేదా పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావలసిఉంటుంది.

ఒక రూపాయి మనిఆర్డరు ద్వారానీ, లేదా రొక్కం చెల్లించి కాని ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రం స్టేషన్ డైరెక్టర్ వద్దనుండి తీసుకొన్న ఫారంలో దరఖాస్తులను 20-10-1964వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా పైచిరునామాకు అందేటట్టు పంపవలెను.

డి. ఎం- 24(102)/64

కావలెను

ఎలక్ట్రిక్ మోటార్ల వైండింగుకు అనుభవజ్ఞులైన వైండర్లు కావలెను

వివరాలకు

సీడ్‌వెల్ ఎలక్ట్రికల్స్ ప్రయివేట్ లిమిటెడ్

సనత్‌నగర్, హైద్రాబాద్

కాల్ బేరింగులు, బెల్టింగ్సు, పాప్టింగులు, పుల్లీలు, పైపులు, పైప్ ఫిట్టింగ్స్, రెడ్ మరియు బ్లాక్ జాయింటింగ్సు, రైస్ మిల్ విభాగాలు సరసమైన ధరలకు మావద్ద లభించును.

కుమార్ మిల్ స్టోర్స్

58/8, మహాత్మాగాంధీ రోడ్, రాణిగంజ్ వద్ద, సికిందరాబాద్

బహిరంగ ప్రకటన

సికిందరాబాదులో ప్రెండర్ మార్కెట్ రోడ్‌లో 186వ నెంబరు ఇంట్లో నివసిస్తున్న (1) శ్రీ ఎ హెచ్. వెంకట్రావు తండ్రి శ్రీ ఎ. హెచ్. హనుమంతరావు, (2) శ్రీ ఎ. వీర వెంకటరావు, తండ్రి శ్రీ ఎ. హెచ్. వెంకట్రావు, (3) శ్రీ ఎ. రామస్వామి, తండ్రి శ్రీ ఎ. హెచ్. వెంకట్రావు గార్లు నుంచి, సికిందరాబాదులో 186 ప్రెండర్ మార్కెట్ రోడ్‌లో నున్న అవరణలో కొంత భాగంగావున్న 590 చ. గ. వైశాల్యం గల 42వ నెంబరు ప్లాటును కొనడానికి వాళ్లయిటు శ్రీ ఎ. కె. మాధవన్, తండ్రి ఎ కె. మాధవన్, 146-ఎ, ప్రెండర్ మార్కెట్ రోడ్, 25 సింధి కాలనీ, సికిందరాబాదు వారు కొనడానికి ఒప్పందం చేసుకున్నారు. ఈ ప్లాటుకు సరిహద్దులు ఉత్తరమున 86వ నెంబరు ప్లాటు, దక్షిణమున 41వ నెంబరు ప్లాటు దక్షిణమున నిర్మించబడనున్న 8 అడుగుల రోడ్డు పడమరన 43వ నెంబరు ప్లాటు. పరదు ప్లాటుమీద ఎవరికైనా వివిధమైన హక్కులేదా ఉన్నగాని, లేక ఈ వ్యవహారంపై ఆక్షేపణ లేదా వున్నగాని వాటిని ఈ రోజునుంచి ఒకవారం రోజులలోగా తెలియజేయాలి. గడువు తర్వాత వచ్చే ఆక్షేపణలు ఏ మాత్రం చెల్లనేరవు. ఆ తర్వాత వ్యవహారం పూర్తి చేసుకోబడుతుంది.

పి. కృష్ణమూర్తి బి.ఎల్.ఎల్.బి.
కె. నారాయణ బి.ఎల్.ఎల్.బి.
అడ్వొకేట్లు
8549, కింగ్సువే, సికిందరాబాద్
ఫోన్: 72284
1964 సెప్టెంబర్ 19
(B. A P)

తెలుగువారి ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులకు

బి-టెక్స్ బొంబాయి

నాన్-వార్డ్ హోల్డర్లకు గోధుమలు విక్రయించే దుకాణాల జాబితా

నిజామాబాద్ జిల్లా రైస్ అండ్ గ్రెయిన్ సిండికేట్ సేల్స్ డిపోలు

నం. 1 మడిగవం 15-222 ఉస్మాన్‌గంజ్ ఎదురుగా.
నం. 2 మడిగవం. 5-2-445 ముస్లిమ్ బ్యాంక్ ఎదుగా, రిసాలాబజ్జుల్లా నెహ్రూ రోడ్
నం. 3 మడిగవం. 15-6-224 బిగంబజార్ కమల్ ఖాన్ దీనవద్ద.
నం. 4 మడిగవం 21-2-131/7-8 డాక్టర్ రూపకరన్ ఆసుపత్రి వద్ద గుల్జార్ హౌస్.
నం. 5 మడిగవం 21-4-822/4 కోశాఖాన్, పురాబావూల్ లోపల.
నం. 6 మడిగవం 16-2-708 న్యూమలక్ పేట. మురాత్‌కరన్ మురళీధర్ ప్రక్కగా.
నం. 7 మడిగవం 17-2-591 నూతన్నపేట.
నం. 8 మడిగవం 5-7-594 గూడ్స్‌రోడ్. వన్ మైనర్ మసీద్ వద్ద బాంపల్లి.
నం. 9 మడిగవం 5-3-256 జాగీరదారవద్ద గోపామహల్.
నం. 10. మడిగవం 7-1-751 పాతిజెయిల్ వద్ద మార్కెట్ రోడ్ సికిందరాబాద్.
నం. 11 మడిగవం 21-7-655 ఘాన్సీబజార్ హైదరాబాద్.
నం. 12 మడిగవం 5-4-490 స్టేషన్ రోడ్ బాంపల్లి.
నం. 13 మడిగవం 1-1-336/37/23 బి బాయ్ నగర్ కాలనీ చిక్కడ్‌పల్లి.
నం. 14 మడిగవం 3-5-870 హైదర్‌గూడ ఎం ఎల్.ఎ. క్వార్టర్స్ వద్ద.
నం. 15 మడిగవం 3-6-624 హిమాయత్‌నగర్ హైదరాబాద్.
నం. 16 మడిగవం 21-1-661 మదీనాబిల్డింగ్సు వద్ద.
నం. 17 మడిగవం 15-2-333 ముక్తార్‌గంజ్ ఎస్సీడ్ వద్ద:
నం. 18 మడిగవం 7-1-624 ఇస్మాన్‌గంజ్ మార్కెట్ బి ఆర్. లక్ష్మయ్య వద్ద సికిందరాబాద్.
నం. 19 మడిగవం 3-4-91 నవాబజార్ మహాంకాళి దేవాలయం దెబుక సికిందరాబాద్.
నం. 20 మడిగవం 4-5-17ఎ హుస్సేన్

నేడే చూడండి!
సాహితీ ఫిల్మ్స్‌వారి
నవరత్న
ఖడ్గరహస్యం
భేరవ, రాజశ్రీ, పండరీబాయి, రాజబాల, భాగయ్య, అశోకన్, ఆనందన్
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
2-30, 6-15, 9-30
రీగల్ - కైరతాబాద్
6-30, 9-30
వెంకటలక్ష్మి - ఖమ్మం
ఎస్. ఎస్. ఎ. సి. రిలీజ్ -

మహాజ్వాల చలన చిత్రం
రుపకం ఫైదరాబాద్
డాక్టర్ చక్రవర్తి
నేడే చూడండి! నేడే చూడండి!!
కేవలం కేం పోయిగా ఉన్నాడు. ఈ మానవుడే కాదిలు పడుతున్నాడు. మనిషికి మార్గం చూపాలనుకొని దేవుడు మనిషై పుట్టాడు. ఈ జగతిని యాతనపడలేక మళ్లా దేవుడైపోయాడు. మా నిజాలిగ్గు తేల్చే చిత్రం.....
3 ఆటలు: 2-30, 6-00, 9-15

బసంత్: హైదరాబాద్
సైనిక్: సికింద్రాబాద్
10వ సంయుక్తవార
దాగుడుమూతలు
దోస్తీ
ఆటలు
3.30 6.15
9.30
నేడే చూడండి! ఆర్.ఆర్.పిక్చర్స్
శభాష్ మీనా
నటీ నటులు
యన్.టి.రామారావు - కృష్ణకుమారి
రాజనాల - రమణారెడ్డి - పద్మనాభం - రేలంగి
దర్శకులు: వి.యస్.మూర్తి
నిర్మాత: టి.ఆర్.చక్రవర్తి
మాటలు - పాటలు: ఆత్రేయ
సంగీతం: మెండ్రాయల రాజశ్రీ
ప్రభాత్
హైదరాబాద్
అంజలి
సికింద్రాబాద్
3 ఆటలు: 2-15, 6-00, 9-30
ఆటల సమయాలలో మాత్రం
అడ్వాన్స్ బుకింగు గలదు
రమేష్ - నిజామాబాద్
రాజరాజేశ్వరి - వరంగల్
శశిమహల్ - కాయగూడెం

పాక్ అధ్యక్ష పదవికి జిన్నా సోదరిపోటీపై లీగ్ వర్గాల కలవరం

కరాచీ, సెప్టెంబర్ 20 (పి.టి.ఐ.)

పాకిస్తాన్‌లో రాబోయే మార్చి నెలలో జరిగే జనరల్ ఎన్నికలలో ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌తో పోటీ చేయాలని ఫాతిమా జిన్నా గైకొనిన నిర్ణయంపట్ల అధికారంలో ఉన్న ముస్లింలీగు అందోళన పడుతున్నట్టు కరాచీలోని పి. టి. ఐ. స్టాఫ్ విలేకరి వార్తనిస్తున్నారు.

ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ నాయకత్వం క్రింద ఏర్పడిన ముస్లింలీగు పార్టీలో పలువురు ప్రముఖ సభ్యులు, ఈసందర్భంలో ప్రకటనలు చేస్తూ, ప్రతిపక్షాలు ఫాతిమా జిన్నాను పోటీ అభ్యర్థినిగా నిలపటం "అవివేకమైన" చర్య అని అభివర్ణించారు.

ముస్లిం దేశానికి ఒక మహిళ నాయకత్వం వహించటాన్ని ముస్లిం చరిత్రలోను, సంప్రదాయంలోను లేని అపూర్వ సంఘటన అని విమర్శిస్తూ కనీసం ఇద్దరు నాయకులు ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంటు పదవిని కాంక్షించటానికి, ఎన్నికలకు పోటీ చేయటానికి 70 సంవత్సరాల వార్ధక్యదశలో ఉన్న ఫాతిమా జిన్నాకు అనివార్యమే అవరోధమౌతుందని కొందరు వ్యాఖ్యానించారు.

ఫాతిమా జిన్నాను ప్రెసిడెంటు పదవికి పేర్కొనటం "ఇస్లాం మత సిద్ధాంతానికి, సంప్రదాయానికి పూర్తిగా విరుద్ధం. ఇస్లాం దేశానికి నాయకత్వం వహించాలని ఏమహిళకూడా కాంక్షించకూడదని ముస్లిం లీగు ప్రముఖ నాయకుడు చౌధరి ఖాలికుజ్జమాన్ చెప్పారు.

"ఇస్లాం దేశం కొంచెం పొరిగా ఒక మహిళ పరిపాలనా బాధ్యతను స్వీకరించిన వాడు పంజాబ్. పఠాన్ వీరులు అవమానంతో కుంచించుకు పోవలసి వస్తుందని" కూడా ఆయన అన్నారు.

ఫాతిమాజిన్నా, ప్రతిపక్ష పార్టీల పన్నుగడలో చిక్కినందు వల్లనే, ఆమెను ప్రెసిడెంటు పదవికి అభ్యర్థినిగా నిలపుతున్నారనిఆయన ఆరోపించారు.

ఈ నిర్ణయం "మిక్కిలి దురదృష్టకరమైంది. ప్రమాద పూరిత మైందని" పాకిస్తాన్ ముస్లింలీగు అధ్యక్షుడు రాజా హసన్ అక్తార్ పేర్కొన్నారు. 'ఇటువంటి క్లిష్ట సమయంలో' పాకిస్తాన్‌కు పురుషుని నాయకత్వం మిక్కిలి అవసరమని పశ్చిమ పాకిస్తాన్ ఆరోగ్య శాఖమంత్రి మీరన్ మహమ్మద్ షఫీక్ చెప్పారు.

అధికారపార్టీ నాయకులు ఈవిధంగా చేసిన ప్రకటనలో ఏఒక్క ప్రకటనలోను ఫాతిమాజిన్నాను వ్యక్తిగతంగా విమర్శించలేదు. ప్వార్థాలయపూర్తులైన ప్రతిపక్షవర్గాలు అధికారంలోకి రావటానికి ఆమెను ఆధారంగా తీసుకున్నందుకు వారు తమ అసంతృప్తిని వెల్లడించారు.

'సంయుక్త ప్రతిపక్ష అభ్యర్థిని' నిర్ణయించినందుకు ప్రతిపక్ష వర్గాల సమధికమైక ఉత్సాహం గోచరిస్తూంది.

ఈ సందర్భంలో ప్రతిపక్ష వర్గాల నాయకులు కూడా ఉత్తేజకరమైన ప్రకటనలు చేస్తున్నారు.

నేషనల్ అవామీ పార్టీ జనరల్ కార్యదర్శి మహమ్మద్ అలీ భాషాని ఇలా ప్రకటించారు.

"ఫాతిమా జిన్నాపార్టీ అభ్యర్థిగారు ప్రతిపక్ష అభ్యర్థి అవుతారు. పాకిస్తాన్‌లోని ఉదాత్త దేశభక్తి లక్షణాలకు ఆమె ప్రతిక భాయిదే ఆజం (ఎం. ఎ. జిన్నా) కుటుంబం. ఒక్కతరంలోనే మరొక మార్పు ప్రజల రక్షణకు ముందడుగు వేసింది"

"ఫాతిమా జిన్నాకు భగవంతుడు లోకోత్తర విజయం కలిగించాలి" అని మాజీ కేంద్ర మంత్రి, మాజీ అటార్నీ జనరల్ చౌధరి ఖాలీ అహమ్మద్ ఆకాంక్షించారు.

నేషనల్ డెమొక్రాటిక్ ఫ్రంట్ తరఫున తూర్పుపాకిస్తాన్ మాజీ ముఖ్యమంత్రి నూరుల్ అమీన్ సంపూర్ణ సహకారాన్ని వాగ్దానం చేశారు.

కరాచీ జిల్లా ముస్లింలీగు (మంత్రి వర్గ వ్యతిరేక పార్టీ) నేడు ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో తొలి సారిగా ఫాతిమాజిన్నా నామినేషన్ రాశారు చేసిన తరువాత పాల్గొంటారు ప్రతిపక్ష వర్గాల ప్రముఖ నాయకులు ధీరా ఈ సమావేశంలో పాల్గొంటారు.

సమ్మె విరమణ

(1వ పేజీ తరువాయి)

పాఠాన్ని వారు ప్రభుత్వానికి నేర్పారని ఆయన అన్నారు.

సమ్మెకు తోడ్పడానికి నిరాకరించిన శ్రీ జి. సంజీవరెడ్డి వైఖరిని విమర్శిస్తూ సమ్మెను విఫలం చేయాలని ఆయన సంకల్పించడంపట్ల శ్రీ మహేందర్ సింగు తమ విస్మయాన్ని వ్యక్తపరిచారు.

కార్మికులలో ఏ ఒక్కరిని పనిలో చేర్చుకోవడానికి నిరాకరించినా రేపటి రోజున మిగిలినవారంతా పనిమానివేయవలసిందిగా శ్రీ గోవిందాచారి కార్మికులకు విజ్ఞప్తిచేశారు.

కార్మికులపట్ల సానుభూతి పూర్వకమైనవైఖరి అవలంబించినందుకు ముఖ్యమంత్రి పబ్లిక్ వర్క్స్ మంత్రి కార్మిక శాఖామంత్రులకు శ్రీ గిరి కృతజ్ఞత తెలిపారు. కార్మికవాయకులను ప్రసరణ విడుదల చేయడం ద్వారా రెడ్ యూనియన్ ఉద్యమానికి ముఖ్యమంత్రి దోహదం చేశారని, కార్మికుల రోక్కెలను కూడా ఆయన అంగీకరించగలరని ఆశిస్తున్నట్టు శ్రీ గిరి అన్నారు. పోలీసు సిబ్బందికి కూడా శ్రీ గిరి కృతజ్ఞత తెలిపారు.

నిర్బంధం నుండి విడుదలై వచ్చిన శ్రీ మహదేవ్ సింగు ప్రభృతులకు కార్మికులు జయధ్వానాలతో స్వాగతం చెప్పి పూలమాలలతో అలంకరించారు.

అక్టోబర్ 1వ తేదీన 3పైసల నాణెం జారీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 పిటిఐ

రిజర్వు బ్యాంకు అన్ని శాఖాయాల నుండి వచ్చేనెల ఒకటవ తేదీన కొత్తగా 3పైసల నాణేలను జారీ చేస్తారు.

కొత్తనాణేలు తగినన్ని వచ్చినపుడు పబ్లిక్ బ్యాంకులు, ప్రభుత్వ ట్రెజరీలు సబ్ ట్రెజరీల నుండికూడా క్రమంగా జారీచేస్తారు.

నేటినుండి జనసంఘ సభ్యుల నిరాహార దీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబరు 20

ఈనెల 22 23 24 తేదీలలో ఆహార మంత్రి ఇంటిముందు, కలెక్టరాఫీసు ప్రెక్షకేరియట్ ముందు జనసంఘానికి చెందిన 200మంది సామూహిక నిరాహారదీక్షలు జరుపుతారని రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీ యల్. వి. యస్ కర్మ నేడు పత్రికా విలేకరులకు తెలియచేశారు.

మూడవరోజు జరిగే నిరాహార దీక్షలో కొందరు మహిళలు కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు.

కార్డుల పంపిణీ పథకం పూర్తిగా విఫలమై పోయిందని ఆయనఅన్నారు.

కార్పొరేషన్ ఎన్నికల పిటిషన్ల విచారణ

అక్టోబరు 1 నుండి ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 20

ఇటీవల జరిగిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కొన్ని స్థానాలగురించి వచ్చిన ఎన్నికల పిటిషన్ల పరిశీలన ప్రభుత్వ మేర్పాటు చేసిన ప్రత్యేక ట్రిబ్యునల్ ముందు అక్టోబరు 1 నుండి ప్రారంభమవుతుంది.

ఓడిపోయిన యు.సి.సి. అభ్యర్థి శ్రీ బాకర్ ఖాన్ శ్రీ మల్లారెడ్డి ఎన్నికను సోషలిస్టు అభ్యర్థి శ్రీ శివప్రసాద్ శ్రీ గణేశ్ సింగు ఎన్నికను సవాల్ చేశారు.

సుల్తాన్ బజార్ నుండి ఎన్నికైన శ్రీ వెంకటేశ్వరరావు ఎన్నికను ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శ్రీశైలం సవాల్ చేశారు.

బొలీవియాలో అత్యవసర పరిస్థితి

లాపాజ్, సెప్టెంబర్ 20 రాయిటర్

ప్రభుత్వ వ్యతిరేక కుట్ర బయటపడిన ఫలితంగా దేశవ్యాప్తంగా అపాంతర పరిస్థితి ఏర్పడినట్టు బొలీవియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కృశ్చేవ్‌పై చైనీస్ ప్రతినిధి విమర్శల ఫలితంగా ప్రపంచ యువజన మహాసభలో గలభా

మాస్కో, సెప్టెంబర్ 20 (రాయిటర్)

చైనావారు దెబ్బ తీస్తూ శ్రీ కృశ్చేవ్ తీవ్రంగా విమర్శించారని చైనీస్ ప్రతినిధి ఆరోపించిన కారణంగా, ప్రపంచ యువజన మహాసభలో నేడు ప్రతినిధులు అరుపులు కూతలతో అవహేళన చేసారు.

ప్రసంగించడానికి తనకు అవకాశం ఇవ్వాలి చైనీస్ ప్రతినిధి కోరినప్పుడు సభలో గలభా చెలరేగింది సభ్యులు కేకలు, పిల్లికూతలు మధ్య ఇరువర్గాల ప్రతినిధులు ఒకరినొకరు విమర్శించుకుంటూ బిగ్గరగా అరచుకోవడంతో, కొన్ని నిముషాలపాటు గందరగోళ పరిస్థితి నెలకొనింది.

మహాసభ హాజరౌతున్న 1,000 మంది ప్రతినిధుల గౌరవార్థం నిన్న క్రెమ్లిన్‌లో ఏర్పాటు చేసిన విందు సమావేశాన్ని చైనా దుర్వినియోగం చేయడానికి వినియోగించుకోవడం జరిగిందని చైనీస్ ప్రతినిధి లియాంగు కెంగు ఆక్షేపణ లేవనెత్తుతూ, చైనాకు వ్యతిరేక వ్యాఖ్యానాలు చేసారనీ, విందు సమావేశాలలో సైతం చైనాను విమర్శించడమే జరుగుతుందనిఅన్నారు అయితే చైనీస్ ప్రతినిధి ప్రధానికృశ్చేవ్‌ను పేరుపెట్టి ప్రస్తావించలేదు

ఇండియా పై దురాక్రమణ జరిపినందుకు పెకింగును విమర్శిస్తూ భారతప్రతినిధి శ్రీ పురాన్ సింగు ఆజాద్ ప్రసంగం పూర్తయినవెంటనే, చైనీస్ ప్రతినిధి వడివడిగా వేదిక పైపు నడిచారు చైనీస్ ప్రతినిధి భారత ప్రతినిధి వర్గాన్ని విమర్శించారు. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమ సమైక్యత విషయమై మహాసభ చర్చించాలే కాని, చైనా-ఇండియా సరిహద్దు వివాదం ప్రస్తావన కొనితీరవడం శోచనీయమనిఆయనఅన్నారు అమెరికా సామ్రాజ్య వాదుల పన్నాగంతో ఇండియా చైనావారి దురాక్రమణ జరిపిందనిలియాంగు ఆరోపిస్తూ, సరిహద్దు వివాదాలను సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవడానికి చైనా ఎల్లపుడు అనుకూలంగా ఉన్నట్టు చిత్రించారు.

నిన్నటి సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ పురాణ్ సింగ్ ఆజాద్, ప్రధాని కృశ్చేవ్‌కు నెహ్రూ బొమ్మ ఉన్న బ్యాడ్జీని బహూకరించారు.

కమలాపురంలో చక్కెర కొరత

(ఆంధ్రభూమి విలేకరి)

కమలాపురం, సెప్టెంబర్ 21

ఈ నెల పంచదార కోటా ఇంత వరకూ విడుదల కాలేదు అందువల్ల ఊళ్లో పంచదార లభించటంలేదు. కాఫీ టీల ధరతో బాటు టిఫిన్ ధర కూడా పెంచారు.

మహమ్మదాపురం స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల శ్రమదానం

హుస్నాబాద్, సెప్టెంబర్ 21

హుస్నాబాద్ జిల్లాకు మహమ్మదాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి శ్రమదానంతో రోడ్డు వేసారు. ఈ రోడ్డుకు సమాజాభివృద్ధి శాఖాధికారి శ్రీ ఆర్. మోహన్ రెడ్డి ఈ నెల 10వ తేదీన ప్రారంభోత్సవం చేసారు. ఈ ఉత్సవానికి అసెంబ్లీ సభ్యుడు శ్రీ బి. అక్కిశాంతరావు అధ్యక్షత వహించారు ఈ పాఠశాలకు మరో గదిని నిర్మించవలసి ఉన్నదని ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. బాలయ్యగౌడ్ తెలిపారు. ఈ గది నిర్మాణానికి కృషి చేయగలమని సమాజాభివృద్ధిశాఖాధికారి, అసెంబ్లీ సభ్యుడు ఉభయులూ హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ పి. పెంటయ్య, శ్రీ సత్యనారాయణ ప్రసంగించారు.

జంట నగరాలలో సెప్టెంబరు 25న "భారత్ బంద్" దినం

హైదరాబాద్, సెప్టెంబర్ 20

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో సెప్టెంబర్ 25న "భారత్ బంద్" దినం జరపడానికి సమగ్రమైన కార్యక్రమం రూపొందించడం పూర్తి అయింది.

ఆ రోజున అనగా సెప్టెంబర్ 25తేదీ నాడు ప్రభుత్వ ఆహార విధానంపట్ల నిరసన తెలియ తీయడానికిబార్ మివార్ నుండి ఒకటి, సికిందరాబాద్ నుండి మరొకటి రెండు ఊరేగింపులు బయలు దేరుతాయి. రెండు ఊరేగింపులు విక్టరీప్లే గ్రౌండువద్ద కలిసిన తరువాత అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. ఇదివరకే జంట నగరాలలో ఇంకాఅనేక చోట్ల ఊరేగింపులు సభలు జరుగుతాయి.

క్రియతులు మక్కూంమొహియుద్దీన్ ఇబ్రహీంబాల్ పిట్టి యస్. పాండురంగారావు డాక్టర్ రాజబహద్దుర్ గౌడ్ ప్రభృతులు విక్టరీ ప్లే గ్రౌండ్‌లో జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు.

జంటనగరాలలో "భారత్ బంద్" కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టు పార్టీ (ఉభయ వర్గాలు) మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ సమైక్యంగా సభా హాలు జరపుతున్నాయి.

సార్వత్రిక సమ్మెకు సన్నాహాలు

"భారత్ బంద్" దినంనాడు కలిసి వచ్చేవిధంగా జంటనగరాలలో సార్వత్రిక సమ్మె జరిపే విషయమై త్వరలో నిర్ణయం జరుగగలదని ఎ.సి.టి యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి నేడు ప్రకటించారు.

బాటర్ వర్క్స్, పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రిసిటీ కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించక పోవడాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. కార్మిక వర్గమంతా కలిసి ప్రభుత్వ వైఖరిని ఎదుర్కొనాలని ఆయన అన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ (ఉభయవర్గాల) సంయుక్త ఆధ్వర్యంలో సాగుతున్న భారత్ బంద్ దినం కార్యక్రమాలలో జనసంఘం పాల్గొనబోదని ఆపార్టీప్రతినిధిచెప్పారు.

"బంద్" కార్యక్రమాలతో సిటిజన్స్ ఫుడ్ కమిటీకి ఎట్టి ప్రమేయమూ లేదని ఆయన స్పష్టీకరించారు.

పోలీస్ కాల్పులలో ఇద్దరు తేయాకు కార్మికుల మృతి

12 మంది కార్మికులకు, 22 మంది పోలీసులకుగాయాలు

తేజ్‌పూర్, సెప్టెంబర్ 20 (పి. టి ఐ)

ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోగల నవాలోరాణి తేయాకు తోటలో నిన్న హింసాత్మక చర్యలకు దిగిన తేయాకు కార్మికులపై పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు కార్మికులు మరణించారు మరి 12మందికి గాయాలు తగిలాయని పోలీసులు నేడిక్కడ చెప్పారు.

తేయాకుతోటలో చెలరేగినఅల్లర్లను అణచివేయడానికి అక్కడకు పంపించిన పోలీసు బృందంపై కార్మికులు దాడిజరపగా 22 మంది పోలీసులకు గాయాలు తగిలాయి.

తేయాకుతోటకు చెందిన కొంత ఆస్తి నష్టమైంది. తోటల యజమాని రంగపారా పోలీస్ స్టేషన్‌లో రక్షణ గైకొన్నారు.

గాయపడిన కార్మికులను, పోలీసులను స్థానిక ఆసుపత్రికి తీసుకువచ్చారు

సాయుధ పోలీసులు ఆప్రాంతంలో గస్తీ తిరుగుచున్నారు. పరిస్థితి ప్రశాంతంగాఉన్నట్టు తెలుస్తోంది

కాశ్మీర్ వివాదంపై పాకిస్తాన్ వైఖరికి సుకర్నో సమర్థన

పాక్, ఇండొనీషియా అధ్యక్షుల చర్చలపై సంయుక్త ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 20(పి.టి.ఐ)

"భద్రతా మండలి తీర్మానాలలో ప్రస్తావితమైనట్టుగా ప్రజల అభిమతానికి అనుగుణంగా కాశ్మీర్ సమస్య పరిష్కారం జరగాలనే పాకిస్తాన్ వాదాన్ని సమర్థిస్తున్నట్టు ఇండొనీషియా అధ్యక్షుడు సుకర్నో ఇక్కడ పునరుద్ఘాటించారు.

అధ్యక్షుడు సుకర్నో అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో నిన్నటి రోజున 70 నిముషాలపాటు చర్చలు జరిపిన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఆయన పైవిధంగా అన్నారు. భద్రతామండలిఆమోదించినతీర్మానాలకు "ఇండియా, పాకిస్తాన్ దేశాలు రెండు అంగీకరించాయి" అని కూడా సుకర్నో అన్నారు.

నాలుగు నెలల కాలంలో అయూబ్ సుకర్నోలు కలుసుకొని చర్చలు జరపడానికిది రెండవ పర్యాయం. మలేసియాలో ఇండొనీషియా వివాదానికి సంబంధించిన "వివిధాంశాలను" వారు చర్చించారు.

ఇండొనీషియా మలేసియా సంబంధాలు విషమించడంవల్ల పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తీవ్రఆందోళనను వ్యక్తపరుస్తూ, వివాద పరిష్కారానికి ఆసియాఫ్రికా రాజ్యాల సామరస్య సాధన ఫలితంగా అవకాశం ఏర్పడగలదని ఆశాభావం ప్రకటించారు.

నేటినుండి గురువారం వరకు

ఉదయం 11-30 గంటలకు

ప్రత్యేక ఆటలు

ఇంటిగుట్టు

ఎన్. టి. రామారావు, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం

కమల్ - హైదరాబాద్

కార్టూన్
బుధవారం
23-9-1964

హైదరాబాద్-ఎ

405.4 (740కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: 6-55 మాక్తి ముత్తావళి: 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతం (భక్తి పాటలు) 7-30 వేణు శ్రీరామశర్మ 7-45 వనజా అరాముదన్: వయొలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 బృందగానం 8-30 బి. చెల్లాయి 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ)12-15 హైదరాబాద్ ఎ వ తె 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 విలాయత్ హుస్సేన్ ఖాన్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ఆర్.ఎమ్. మిత్ర 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ ఎ వ తె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వ తె 7-30 చిత్రకదంబం 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే) 8-30 వనజా అరాముదన్: వయొలిన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-50 నాటిక (ఉర్దూ)10-15 వనజా అరాముదన్: వయొలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

కడప

266.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా: 6-00 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వ తె 6-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

6-00 హైదరాబాద్ ఎ వ తె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 11-45 నేతి శ్రీరామశర్మ 21-30 హైదరాబాద్ ఎ వ తె 1-30 వేణువు నిలయవిద్యాంసుడు 1-40 హైదరాబాద్ ఎ వ తె 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీ 4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వ తె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వ తె 8-30 కె. హనుమచ్ఛాస్త్రి: వయొలిన్ 8-50 హైదరాబాద్ ఎ వ తె 9-15 చెప్పుకోతగ్గ వార్తలు 9-30 హైదరాబాద్ ఎ వ తె 9.50 బి.చెల్లాయి 10-30 హైదరాబాద్ ఎ వ తె 1-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుశోభోదయం, ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 మాక్తి ముత్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగం కదంబ కార్యక్రమము 7-30 బలిజేపల్లి రామకృష్ణ శాస్త్రి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి రిలే)8-30 హైదరాబాద్ వ తె 9-00 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే)1-30 గానసుధ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 కథానిక (హిందీ) 8-00 తొట్రుపాటు నాటిక 8-30 రాగరసము 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-50 లలిత సంగీతం; కె. ఎస్. వీరరాఘవన్ 10-00 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.

లిబాస్‌కు న్యూజిలాండ్ సైనికుల తరలింపు

మలేసియా సైనికవర్గాల వెల్లడి

సింగపూర్, సెప్టెంబర్ 20 (రాయిటర్)

ఇండొనీషియా గెరిల్లా దళాలతో పోరాడే నిమిత్తం లిబాస్ ఆటవీ ప్రాంతాలకు న్యూజిలాండ్ సైనిక దళాన్ని తరలించినట్టు నిన్న సైనిక వర్గాలవారు తెలిపారు.

మలేసియా వివాదంపై భద్రతా మండలి చర్చా సరళి ఆశాజనకంగా ఉన్నట్టు హోమ్ మంత్రి ఇస్మాయిల్ బిన్ అబ్దుల్ రహమాన్ నిన్న మ్యాయార్క్‌లో అన్నారు.

ఆగ్నేయ ఆసియా సైనిక కూటమిలో మలేసియా చేరే అవకాశం ఉన్నదా అని ప్రశ్నించగా బ్రిటన్‌తో కుదుర్చుకొన్న రక్షణ ఒప్పందం రాబోయేదని ఆయన సమాధానమిచ్చారు.

పాకిస్తాన్ సైనికవర్గాల పెల్లడి

సింగపూర్, సెప్టెంబర్ 20 (రాయిటర్)

ఇండొనీషియా సైనికవర్గాల తరఫున పోరాడే నిమిత్తం లిబాస్ ఆటవీ ప్రాంతాలకు న్యూజిలాండ్ సైనిక దళాన్ని తరలించినట్టు నిన్న సైనిక వర్గాలవారు తెలిపారు.

మలేసియా వివాదంపై భద్రతా మండలి చర్చా సరళి ఆశాజనకంగా ఉన్నట్టు హోమ్ మంత్రి ఇస్మాయిల్ బిన్ అబ్దుల్ రహమాన్ నిన్న న్యూయార్క్‌లో అన్నారు.

ఆగ్నేయ ఆసియా సైనిక కూటమిలో మలేసియా చేరే అవకాశం ఉన్నదా అని ప్రశ్నించగా బ్రిటన్‌తో కుదుర్చుకొన్న రక్షణ ఒప్పందం రాబోయేదని ఆయన సమాధానమిచ్చారు.

ఆగ్నేయాసియాలో యుద్ధంవల్ల అంతగా చెరుపేమీ లేదట

ఇంటర్వ్యూలో చైనీస్ నాయకుని ప్రవచనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20 (పిటిఐ)

"ఆగ్నేయ ఆసియాలో యుద్ధం అంతగా చెరుపులా ఉండదు" అనిచైనీస్ అగ్రనాయకులలో ఒకరు ఇటీవల ప్రవచించారు.

చైనాప్రధాని చౌఎన్-లై లేక విదేశాంగ మంత్రి చెన్ యీ ఈప్రముఖులై ఉండవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ఆస్ట్రియన్ పత్రికా విలేకరితో జరిపిన గోష్ఠిలో ఆ చైనీస్ ప్రముఖుడు ఇంకా యిలా అన్నారు. "మాకు 80 లక్షల మంది సాయుధులైన సైనికులు ఉన్నారు. ప్రపంచంలో కెల్లా ఇదివిస్తృతమైన సైన్యం"

ఇండియాపై భారీఎత్తునదురాక్రమణ జరిపివిస్తృతభాగాలను తమ ఆధీనంలో ఉంచుకొన్న విషయాన్ని ప్రస్తావించకుండా తాము శాంతికాముకులమని యూరపియన్లను నమ్మించే ఉద్దేశం. ఆ ప్రముఖుడు ఇంకా యీలాఅన్నారు

"మీ జీవనం కోసం సంపాదించండి అయితే మీ సంపాదనలోనుంచి దాచి పెట్టండి."

ఇవుడు మీకుమారుడు సంపాదించుచున్నాడు గనుక ఆ సంపాదనలో కొంత సొమ్మును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందలి సేవింగ్స్ అక్కౌంటులో దాచిపెట్టండి.

ఆదాయము మానవుని ఆప్త మిత్రుడు.

భద్రంగాను, నిర్భయంగాను, మంచి వడ్డీని సంపాదించుచూవుండే మీ సొమ్మును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందలి సేవింగ్స్ అక్కౌంటులో దాచి పెట్టండి. సేవింగ్స్ అక్కౌంటులు అహవ్యల్పమైన రు. 5/-తోనే ప్రారంభించవచ్చును.

తొమ్మిదు 1600కు మించియున్న స్టేట్ బ్యాంకు యొక్క ఆఫీసులు మరియు దాని అధీకృతమైన ఆఫీసులు మన ప్రజల ఆదాయములను నమ్మకంగా భద్రపరచుచూ ప్రజాసేవ చేయుచున్నవి.

చెక్కు వసతులు మరియు నెలకు పది పర్యాయములు సొమ్మును తీసుకొనుచుండే సదుపాయములు గలవు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Ajyers 58. 561 7E